# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 07 మార్చి 2023


## అర్జీలను పరిష్కరిస్తాం : కమిషనర్



**కడప కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త:**

కడప నగర వాసుల నుంచి వచ్చిన అర్జీలను త్వరి తగతిన పరిష్కరిస్తామని కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కడప నగరవాసుల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కడప వాసుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమి షనర్ రమణారెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, రెవెన్యూ ఆఫీసర్లు విజయభాస్కర్‌గౌడ్, కన్నయ్య, ఆర్ఐలు విశ్వనాథ్‌రెడ్డి, షరీఫ్, గఫార్ బాషా, కనకరాజు, డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, టీపీవో రామారావు, టీపీఎస్ చంద్రమోహన్, టీపీఎస్ శిరీష, శివకుమార్, సర్వేయర్ జోసఫ్, ఎస్ఈ రత్నాల రాజు, ఈఈ నారాయణస్వామి, డీఈఈలు కరీముల్లా, రాజేష్, అభిజిత్, హుసేన్, వేణుగోపాల్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, దిల్షాద్, నిరూపమా, స్వరూప, అబ్దుల్ రవూఫ్, అంజనీ కుమార్, విష్వ కిరీటీ, ఎంహెచ్ఓ ప్రశాంత్ వర్ధన్, మలేరియా ఆఫీసర్ భరత్‌కుమార్, ఏడీ అనీల్‌కుమార్, సూపరింటెండెంట్లు గుర్రప్ప, రవిబాబు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, మెప్మా సిటీ మేనేజర్ హరి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అరటి తోట దగ్ధం

### రైతులకు రూ.3.30 లక్షలు నష్టం - ఆదుకోవాలని బాధిత రైతుల వినతి



**కాశినాయన, మార్చి 06 ప్రభాతవార్త :**

మండలంలోని బసనపల్లె గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు సూర్య మహానందరెడ్డి 1 ఎకర, సూర్య బ్రహ్మానంద రెడ్డి 1 ఎకర, సూర్య శివానంద రెడ్డి 1 ఎకర పొలంలో అరటి సాగు చేశారు. రెండో పంట కాపు 10 నెలల పైరు రాగా ప్రమాదవశాత్తు అరటి తోట అగ్నికి ఆహుతై తీవ్ర పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేయగా అప్పటికే 90 శాతం అరటి తోట దగ్ధమైంది. అగ్నిమాపక అధికారి ఎల్.వసంత నాయక్ మరియు వారి సిబ్బంది పాల్గొని మంటలు అదుపు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎకరానికి లక్షా 10 వేలు రూపాయలు వంతున 3 ఎకరాలకు 3 లక్షలా 30 వేలు రూపాయలు పెట్టగా అగ్ని ప్రమాదంలో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని అధికారులను మరియు ప్రభుత్వాన్ని కోరారు.

# రసాయనాల్లో ముంచి అనారోగ్యం పంచి....!

### -అరటికాయల మండీల్లో కృత్రిమ చర్యలు....! -పట్టించుకోని అధికారులు....!

**రాయచోటి, మార్చి06 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలో అరటి పంట అత్యధిక విస్తీర్ణంలో సాగు అవుతోంది. కడప, అన్నమయ్య జిల్లాల్లో అరటికాయల వ్యాపారం జోరుగా సాగుతుంది. రెండు జిల్లాల్లో దాదాపు 200 పైగా అరటికాయలు మండీలు ఉన్నాయి. వీటిలో సగం మండీ యజమానులే రీఫైనింగ్ చాంబర్‌లను ఏర్పాటు చేసుకున్నారని అధికారులు చెబుతున్నారు. ఈ మండీల నుంచి పరిసర మండాలాలకు అరటి పండ్లు రవాణా అవుతున్నాయి. రోజు లక్షల వ్యాపారం సాగుతోంది. ఇక పండుగలు, పెళ్లి ముహూర్తాలు, సందర్భాలలో రెట్టింపు వ్యాపారం జరుగుతుంది. నిత్యం పండ్లను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు తాము కొంటున్నది సహజమైన పండ్ల లేక మాగబెట్టిన పండ్ల, కృత్రిమంగా మాగబెట్టినవా అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టాడతున్నారు. అన్నమయ్య జిల్లాలో 5530 హెక్టార్లు, కడప జిల్లాలో 6580 హెక్టార్లలో అరటి సాగు ఉంది. పొట్టి పెద్ద (జి9), పచ్చ అరటి, అమృతపాణి, యాలక్కీ, తెల్ల, కర్పూర, చక్కెరకేలి, బొంత (కూర) ఎర్ర అరటి, సుగందాలు, రకాలుగా రైతులు పండిస్తున్నారు. వీటిలో మొదటి రకం పండ్లు ఎక్కువగా ఎగుమతి అవుతుండగా రెండు మూడు రకం పండ్లు మాత్రమే మార్కెట్‌లో అమ్మకానికి వస్తున్నాయి.

**చాంబర్లు ఏవి...?**



ఇతలిన్ గ్యాస్ ఛాంబర్స్ ద్వారా అరటికాయలను పండ్లుగా మార్చవచ్చు. అలా మాగేసిన పండ్లు ప్రమాదకరం కాదని ఆహార కల్తీ నిరోధక శాఖ ప్రచారం చేస్తుంది. అన్నమయ్య జిల్లాలో అరటి సాగులో మొదటి స్థానంలో రైల్వే కోడూరు ఉండగా కడప జిల్లాలో లింగాల మండలం మొదటి స్థానంలో ఉంది. రాయచోటి రాజంపేట, పులివెందుల, కడప మిగతా ప్రధానమైనవి ఆయా ప్రాంతాల్లో కొందరు మల్టిపుల్ రిఫైనింగ్ చాంబర్లు ఏర్పాటు చేస్తే కాయలను పక్వానికి తీసుకువచ్చే అవకాశం ఉంది. అయితే ఈ దిశగా మార్కెటింగ్ ఉద్యానశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

**సహజపద్ధతులకు మంగళం.....!**

కాయలను పండ్లుగా మార్చేందుకు సహజసిద్ధ విధానాలను కొందు మండీ యజమానులు వినియోగించడం లేదని బహిరంగ విమర్శలు ఉన్నాయి. సహజంగా కాయలు పండిన తర్వాతే మార్కెట్‌లో విక్రయించాలి. ఏ కొందరు తప్ప సహజ సిద్ధంగా మారిన పండ్లను ఎవరూ విక్రయించడం లేదని తెలుస్తోంది. గతంలో కాయలు పక్వానికి వచ్చిన సమయంలో కోసి మాగపెట్టేవారు. పచ్చికాయలును పండ్లుగా మార్చేందుకు ఇష్టానుసారంగా కాల్షియం కార్బోనేట్ వాడుతున్నారని విమర్శలున్నాయి.

**తనిఖీలు జాడేది....?**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేయకపోతే మార్పు వచ్చే పరిస్థితి లేదు. ఏ పండ్ల దుకాణంలో నైనా కార్బైడ్ లభిస్తే వ్యాపారికి జైలు శిక్షతో పాటు లక్షల్లో జరిమానా విధించేలా ప్రభుత్వం చట్టాలను రూపొందించింది. అయినా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. అసలు పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఫలితంగా ప్రమాదకర పండ్లను కొనుగోలు చేస్తున్న ప్రజలు అవస్థలకు అనారోగ్యాలకు గురవుతున్నారు. మొక్కల పెరుగుదలకు వినియోగించే ఏథిపాన్ ద్రావణాన్ని వాడుతున్నట్లు సమాచారం ఇకనైనా పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## అనవసర యాప్ ల తొలగింపకు కృషి

### పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి



**కడప, మార్చి06 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనవసర యాప్‌ల సమస్యలను శాసన మండలిలో అడుగుపెట్టిన తక్షణమే పరిష్కరిస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి. రామ చంద్రారెడ్డి అన్నారు. ఉమ్మడి కడప అనంతపురం జిల్లాలలో ఎంవి రామచంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో అడుగుపెట్టిన నాటి నుం చే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సామరస్యపరమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కొంతమంది ఉపాధ్యాయులను మభ్య పెట్టి వారి సమస్యలను కనీసం ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకుపోలేద న్నారు కానీ తాను మాత్రం 24 గంటలు ఉపాధ్యాయ వర్గ సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.. ఉపాధ్యాయ వర్గ ప్రతినిధిగా తనకు శాసనమండలిలో అడుగు పెట్టే అవకాశం ఇవ్వాలని అందుకు మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి తన విజయానికి కృషి చేయాలని అభ్యర్థించారు.

**సౌమ్యుడు అయినా యం.వి. రామచంద్రారెడ్డి సరైన అభ్యర్థి : పులివెందుల మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.ఎస్ . మనోహర్ రెడ్డి:**

సేవా దృక్పథం మంచి మనిషి నాయకత్వ లక్షణాలు కలిగిన ఎన్వి రామచంద్రారెడ్డిని ఉపాధ్యాయులందరూ బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించాలని పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు.. పులివెందుల నగరంలో వైయస్ మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటే ఎం.వి.రామచంద్ర రెడ్డి శాసనమండలిలో అడుగు పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. **పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ :** యం.వి రామచంద్రారెడ్డి లాంటి సామాజిక స్పృహ సామాజిక దృక్పథం ఉన్న నేతను గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లింపులో జాప్యం

### ప్రజా ప్రతినిధుల తీరుపై మండిపాటు - పనుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు

### దిక్కుతోచని స్థితిలో కాంట్రాక్టర్లు - అప్పులు తెచ్చి రోడ్ల పనులు..!

### బిల్లులు వచ్చే పరిస్థితి లేక నిరాశ చెందిన వైసీపీ నాయకులు

**బద్వేలు, మార్చి 06 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బద్వేలు అభివృద్ధి కోసం రూ.130 కోట్లు నిధులు విడుదల చేసిన విషయం విధితమే. అయితే ఒక పేరుతోనే కాంట్రాక్ట్ వేసి సబ్ కాంట్రాక్ట్ క్రింద కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో వేగంగా పనులు చేశారు. దాదాపు 40 కోట్ల రూపాయలకు సంబంధించిన సీసీ రోడ్ల పనులు వేగంగా చేపట్టారు. కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి పనులు చేసినప్పటికీ నెలలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. లోపం ఎక్కడుందో తెలియదు కానీ బిల్లులు చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతో ఆ కాంట్రాక్టర్ తీరుపై మండిపడుతున్నారు. పనులలో నాణ్యత లేదని అధికారులు తేల్చడం వలన బిల్లులు ఆలస్యమవుతున్నాయని చెబుతున్నప్పటికీ నాణ్యతగా ఉన్న పనులకైనా బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు, వైసీపీ నాయకులు పట్టుబడుతున్న విషయం విధితమే. అంతే కాకుండా మున్సిపాలిటీపై కాంట్రాక్టర్లు, వైసీపీ నాయకులు ధ్వజమెత్తే పరిస్థితి త్వరలో ఉందని మనసులో మాట వెల్లబుచ్చుతున్నారు. బిల్లులు రోజు రోజుకూ జాప్యం అవుతుండడంతో అప్పులు తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతుంటే నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వైసీపీ నాయకులు చెప్పలేక చెబుతున్నారు. కక్కలేక, మింగలేక ఏమి చేయాలో పాలుపోక అటు పార్టీలో ఉండి ప్రజా ప్రతినిధులపై మండిపడితే ఏం జరుగుతుందో అని భయంతో, పెట్టిన డబ్బులు రాక నిరాశతో దిక్కుతోచక, చెప్పుకోలేక మనస్థాపానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే గత నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ముందు కాంట్రాక్టర్లందరూ మొరపెట్టుకున్నప్పటికీ వారు కూడా సానుకూలంగా స్పందించకపోగా టెండరు వేసిన కాంట్రాక్టర్‌కే మద్దతు తెలిపారని నిరాశతో కార్యకర్తలు ఉన్నారు. అటు తిరిగి, ఇటు తిరిగి ఈ విషయాన్ని అధిష్ఠానానికి తెలియజేసే బిల్లులు చెల్లించుకునే



వార్డులో నిర్మించిన సీసీ రోడ్డు.

ఆలోచనలో వైసీపీ నాయకులు ఉన్నట్లు సమాచారం. లోగుట్టు పెరుమాళ్ళకు ఎఱుక అన్నట్లుగా సీసీ రోడ్ల బిల్లులు చెల్లింపులో బద్వేలు వైసీపీలో ఏం జరుగుతుందోనని కొన్ని ఇతర పార్టీలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీని వెనుక బద్వేలుకు చెందిన ప్రజా ప్రతినిధే చక్రం తిప్పుతూ బిల్లులు చెల్లింపులో జాప్యం జరిగేలా చేస్తున్నారని కాంట్రాక్టర్ చెప్పకనే చెబుతున్నారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ సాగుతోంది. ఇప్పటికే రూ.40 కోట్ల పనులు చేసినా ఇంకా రూ.90 కోట్ల పనులు చేయాల్సి ఉంది. రూ.40 కోట్లకు సంబంధించిన బిల్లులు రాక సతమతం అవుతుంటే ఇక ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.130 కోట్లు నిధులలో మిగిలిన నిధులు ఎప్పుడు ఖర్చు చేశారని కొన్ని పార్టీలు ఎద్దేవా చేస్తున్నాయి. బద్వేలులో అభివృద్ధి జరగాలని ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టితో నిధులు విడుదల చేస్తే ఇక్కడ జరిగిన పరిణామాలు అందుకు భిన్నంగా ఉండడంతో దిక్కుతోచని స్థితిలో వైసీపీ నాయకులు ఉన్నారు. నిత్యం వైసీపీ నాయకులు బిల్లుల విషయం పైనే చర్చించుకుంటున్నారు తప్ప వేరే విషయం మాట్లాడలేని పరిస్థితి ఏర్పడింది. త్వరలో బిల్లులు చెల్లించకపోతే వైసీపీ నాయకులు అడ్డం తిరిగే పరిస్థితి కూడా లేకపోలేదు. అవసరమైతే మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు కూడా సమాచారం.

## పేదల పక్షాన నిలబడి మెరుగైన సేవలు అందించండి

### - గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేసిన ఎంపీ



ప్రసంగిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

**వేంపల్లె, మార్చి 6, ప్రభాతవార్త :**

గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పేదల పక్షాన నిలబడి మెరుగైన సేవలు అందించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక మధురెడ్డి కన్వెన్షన్ హాల్‌లో వేంపల్లె, చక్రాయపేట మండలాల గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తూ వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నట్లు ఎంపీ చెప్పారు. గ్రామ స్వరాజ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యంగా చేసుకుని సచివాలయాల ద్వారా ప్రజలకు అందుబాటులో పాలన అందజేయడం దేశానికే ఆదర్శమన్నారు. పారిశ్రామిక కారిడార్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు రవికుమార్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, పులివెందుల ఎన్నికల పరిశీలకులు పూల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీలు లక్ష్మిగాయత్రి, మాధవి, ఏపీఐఐసీ డైరెక్టరు కె. చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి ఆర్.వేణుగోపాల్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, హజ్‌హౌస్ కమిటి డైరెక్టరు మునీర్‌బాషా, ఏపీఎండీసీ డైరెక్టరు సల్మా, ఏపీ టూరిజం డైరెక్టరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అన్నమయ్య అడా ఛైర్మన్ గురుమోహన్, యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### టిటిడి జెఈవో వీరబ్రహ్మం

**ఒంటిమిట్ట, మార్చి 6, ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట కోదండరామాస్వామి వారి ఆలయంలో మార్చి 31 నుంచి ఏప్రిల్ 8వతేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో వివి ధవిభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక ంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం విజిలెన్స్ ఆదికారులను ఆదేశించారు. సోమ వారం తిరుపతిలోని పరిపాలన భవనంలో బ్రహ్మోత్సవాల నిర్వహన పై ఆధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన కోదం డరామస్వామి కల్యాణోత్సవాన్ని ఆంగరంగ వైభవంగా నిర్వ హించడానికి ఆవసరమైన ఏర్పాట్లు ప్రారంభించాలన్నారు. కల్యాణానికి పెద్ద స ంఖ్యలో భక్తులు హాజరయ్యే ఆవకాశం ఉన్నందున వైఎస్ఆర్ జిల్లా ఆదికార యంత్రాంగంతో సమ న్వయం చేసుకోని టిటిడిలోని ఆన్ని విభాగాల ఆధికారులు సమర్ధవంతంగా పని చేయాలన్నారు. భక్తుల సంఖ్యకు సరిపడా తాగునీరు, మజ్జిగపంపిణికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.స్వామి వారి కల్యాణం ఆనంతరం ప్రతి భక్తుడికి ఆక్షింతలు, కంకణాలు, పసుపుకుంకుమ ఆందేలా ఏర్పాట్లు చేపట్టాలని ఆలయ ఆదికారులకు సూచించారు. పుష్పాలు, విద్యుత్ ఆలంకరణలతో కలా ్యణ వేదిక ఆకర్ష నీయంగా తీర్చిదిద్దాలన్నారు. బ్రహ్మోత్స వాలల్లో నిర్వహించే వాహన సేవల ముందు కల్యాణ వేదికపై ఆద్భుతమైన కళా ప్రదర్శనలు ఏర్పటు చేయాలని హెచ్‌డిపిపి ఆదికారులను ఆదేశించారు. బ్రహ్మోత్స వాల పోస్టర్లు బుక్‌లెట్లులు త్వరగా ముద్రించి విస్తతంగా ప్రచారం చేయలని చెప్పారు. బ్రహ్మోత్స వాలు ప్రత్యేకించి కల్యాణోత్స వం రోజున భక్తులకు చిన్న పాటి ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించి సమస య్యను పరిష్కరించేలా కంట్రోల్ రూమ్ పని చేయాలన్నారు. డిప్యూటేషన్ సిబ్బందికి ఆన్నప్రసాదాలు, వసతి ఏర్పాట్లుపై ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఆల య పరిసర ప్రాంతాలతోపాటు కల్యాణ వేదిక ప్రాంగణంలో ఆవసరమైనన్ని ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని, గ్యాలరీల్లో కూర్చోనే భక్తులకు ఎండవేడిమి నుంచి ఉపశమనం కల్పి ంచేందుకు తగినన్నికూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతంలో క్యూలైన్లు ఆన్నప్రసాదాల పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు కోసం జిల్లా ఆధికారులతో కలిసి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ట్రాఫిక్‌కు ఆంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్‌కోసం తగినన్ని ప్రదేశాలు సిద్ధం చేయాలన్నారు. ప్రత్యేక వైద్య బృందాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు మందులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసి సిఈవో షణ్ముఖ్ కుమార్, ఛీ ఫ్ ఇంజనీర్‌నాగేశ్వరావు, సిఏవో శేషశైలేంద్ర, ఆల యడిప్యూటీ ఈవో నటష్ బాబు, డిఎఫ్‌వో శ్రీనివాస్, ఆదనపు ఆరోగ్యాధికారి



సమీక్షలో మాట్లాడుతున్న జెఈవో వీరబ్రహ్మం

## పరిశ్రమలను తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే

### జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్



**పీలేరు, మార్చి6 ప్రభాతవార్తః**

పీలేరు నియోజకవర్గంలోని వేపులబైలు గ్రామంలోని యువగళం విడిది కేంద్రం నుంచి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ మం త్రి అమర్నాథ్‌రెడ్డి టీడీపీ నాయకులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, దూళిపాళ్ల నరేంద్ర, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డిలు పాల్గొని మాట్లా డుతూ 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తరువాత అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించింది చంద్రబాబేనన్నా రు. 2014-19 మధ్య అన్ని జిల్లాల్లో అనేక పరిశ్రమలను చంద్రబాబు నెలకొల్పారు. ఏపీలో జిల్లాల వారిగా టీడీపీ ఏర్పాటుచేసిన పరిశ్రమలపై వైసీపీ ప్రభుత్వం తరపున మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీ సమాధానం ఇచ్చారు. అందులో 2014-19 మధ్య 39450 పరిశ్రమలు తెచ్చామ ని వాటి ద్వారా 5,13,350 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పా రు. టీడీపీ హయాంలో అనంతపురం జిల్లాకు కియా, బర్జర్‌పెయింట్స్, జాకీ కంపెనీలు తెచ్చాం, కడపకు వెల్‌స్ప న్ కంపెనీని తీసుకొచ్చామన్నారు. చిత్తూరుకు మ్యానుఫ్యా క్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం, వీటిలో టీసీఎల్, ఫాక్స్ కాన్, సెల్‌కాన్, మైక్రోమ్యాక్స్, ఫాక్స్‌కాన్, డిక్సన్ కంపె నీలు, కర్నూలుకు సిమెంటు కంపెనీలు, సోలార్ ఉత్పత్తి కేంద్రాలు, నెల్లూరుకు హీరోమోటార్సు అపోలో టైర్సు, సు జల వంటి వందలాది పరిశ్రమలు తెచ్చాం, ప్రకాశం ఏషి యన్ పేపర్‌మిలల్స్, గుంటూరు, కష్ణాకు అశోక్ లైల్యాండ్, కేసీపీ, హెచ్‌సీఎల్, ఉభయగోదావరిలో అనేక ఫిషరీస్ పరిశ్రమలు, ఫార్మా కంపెనీలు తెచ్చాం. విశాఖ, విజయన గరం, శ్రీకాకుళం జిల్లాల్లో అనేక ఐటీ పరిశ్రమలు, ఆదాని డేటా పరిశ్రమలు ఆదాని డేటా సెంటర్‌తో ఒప్పందం, లా లూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాంజియెంట్, ఏషియన్ పెయిం ట్స్ వంటి పెద్ద కంపెనీలు తెచ్చాం, టీడీపీ హయాంలో 31 శాతం ఉత్తరాంధ్రకు ఉద్యోగాలు వచ్చాయి. ఇది వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఇచ్చిన సమాధానమే, మేం సొం తంగా చెబుతున్నది కాదు, చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు తెలంగాణ కంటే ఏపీకి అధికంగా రూ.19500కోట్లు , ఎఫ్‌డీఐ వచ్చింది. మరోపక్క 3.5 శాతం నిరుద్యోగం తగ్గింది. చిత్తూరు జిల్లాలో మేం తెచ్చిన కంపెనీల వద్ద అనేక సెల్ఫీలు దిగి సీఎంకు ఛాలెంజ్ విసిరా మీరు తెచ్చిన ఒక్క కంపెనీ ముందు సెల్ఫీ దిగి పోస్టు పెట్టండని సవాల్ విసిరా ఛాలెంజ్‌కి జగన్ స్పందించలేదు. 2019-23 వరకు ఈప్రభుత్వం నిద్రపోయింది. వైసీపీ పాలనలో పెద్ద ఎత్తున పీపీఏలు రద్దు చేసి అనేక పరిశ్రమలను ఏపీ నుంచి తరిమివేసింది. వీళ్ల బెదిరింపులు, వేధింపులు తట్టుకోలేక పక్క రాష్ట్రాలకు పారిపోయాయి. కేంద్రం కూడా ఏపీకి లేఖ రాసింది. పీపీఏలు రద్దుచేయవద్దని , దీనివల్ల దేశం పరువు కూడా పోతుందని కేంద్రం ఏపీ ప్రభుత్వానికి సూచిస్తే జగన్ రెడ్డి పట్టించుకోలేదు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతాం, ఏపీలో మాత్రం పెట్టుబడులు పెట్టబోమని లాలూ సంస్థ బహిరంగంగా ప్రకటించింది. ఈకంపెనీని ఏపీ నుంచి తరిమేయకపోతే మన రాష్ట్రంలో రూ.2వేలు కోట్లు పెట్టుబడి పెట్టేది. 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. వేదాంత గ్రూపు కూడా చాలా స్పష్టంగా ఏపీలో ఎవరూ పెట్టుబడులు పెట్టరని చెప్పింది. జగన్ పాలసీలు మొత్తం మార్చేస్తున్నారని చెప్పింది. జగన్‌రెడ్డి సీఎం అయ్యాక ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లూలూ, హోలిటెక్, అమర్‌రాజా, మెగాసీడ్ పార్కు, జాకీ, ఏషియన్ పేపర్ పల్ప్ కంపెనీలు పారిపోయాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టిన రాష్ట్రాలు ఏపీలో విస్తరించడం లేదు. ఏప్రభుత్వం అయినా ఒప్పందాలు జరిగినప్పుడు వాటిని బహిరంగంగా అధికారికంగా ప్రకటిస్తాం. గతంలో మనం అలాగే చేశాం,. కానీ వీళ్ల ఒప్పందాల పుస్తకాలు, సంతకాలు చూపించడం లేదు. కాగితాలు లేని ఎంఓయూలు మార్చుకున్నారు. 378 ఎంఓయూలు జరిగితే 70 కంపె

# పకడ్బందీగా మండలి ఎన్నికలకు నిర్వహించండి

### కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్, ఎం.హరి జవహర్ లాల్,

### ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లు పటిష్టం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ్ రామరాజు

**కడప, మార్చి 4 ప్రభాతవార్త**





శాసనమండలి ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని.. ఎన్నికల పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్, ఎం. హరి జవహర్ లాల్ నోడల్ అధికారులను ఆదేశించారు. శాసన మండలి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై.. సోమవారం కడప కలెక్టరేట్ స్పందన హాలులో.. రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్, సెక్రటరీ టు గవర్నమెంట్ (ఎఫ్ఏసి), జిఏడి (సర్వీస్ అండ్ హెచ్ ఆర్ఎం) డాక్టర్ పోలా భాస్కర్, ఐ.ఏ.ఎస్, దేవాదాయశాఖ కమీషనర్ ఎం.హరి జవహర్ లాల్, ఐ.ఏ.ఎస్. లు.. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జేసిలతో కలిసి సంబందిత నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు వి.విజయ్ రామరాజు, గిరీషా పి.ఎస్. లతో పాటు ఎస్పీలు అన్బు రాజన్, హర్షవర్ధన్ రాజు, జేసీ సాయికాంత్ వర్మ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, అన్నమయ్య డిఎఫ్ఓ వినోద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలవ్వాలని, జిల్లాల్లో ఇప్పటికే ప్రకటించిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్టు ఆధారంగా పోలింగ్ కు రెండు రోజుల ముందే చేరుకొని ఏర్పాట్ల సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు పోలీస్ బధ్రత, ప్రిసైడింగ్ అధికారి డైరీ నిర్వహణ, ప్రశాంత పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుతో ఓటు హక్కు వినియోగం, సూక్ష్మ పరిశీలకుల నివేదిక, వెబ్ కాస్టింగ్ / వీడియో నిర్వహణ, పరిసరాల్లో ఎలక్షన్ కోడ్ అమలు, పోలింగ్ ముగింపు తర్వాత బ్యాలెట్ బాక్సుల భద్రత, ఓట్ల లెక్కింపు వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు. స్థానిక పరిస్థితులను బట్టి ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా ఎన్నికలు జరిగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అంతకుమునుపు వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పిపిటి ద్వారా వివరిస్తూ.. ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను విజవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న అధికారులతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులను చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పీవోలు, ఏపీవోలకు, మైక్రో అబ్జర్వర్స్ కు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 131 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని.. ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సంబంధించి 191 పీవోలు, 191 ఏపీవోలు, 393 ఓపీవోలను నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ మెటీరియల్ కొనుగోలు ప్రక్రియ కూడా జరుగుతోందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్ ను సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 37 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కూడా గుర్తించి అదనపు భద్రతా సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. వెబ్ కాస్టింగ్ కోసం ఇంజనీరింగ్ విద్యార్థులను తీసుకోవడం జరుగుతోందన్నారు. పోలింగ్ మెటీరియల్ రవాణా చేసేందుకు జిల్లాలో 21 రూట్లను ఎంపిక చేయడం జరిగింది. గట్టి పోలీసు బందోబస్తును సిద్ధం చేసుకున్నామని, ఆధార్ కలెక్షన్ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను కూడా సేకరిస్తున్నామని, స్ట్రాంగ్ రూమ్ భవనాలను కూడా గుర్తించి ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్నికల పరిశీలకులకు జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం. రెండు జిల్లాల నోడల్ అధికారులు వారు నిర్వర్తించే విధులను ఎన్నికల పరిశీలకులకు వివరించడం జరిగింది.ఈ సమీక్షా సమావేశంలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఆర్డీవోలు, జెడ్పి సీఈవోలు, డిపివోలు, ఎన్నికల నోడల్ అధికారులు, పాల్గొన్నారు.

## 11న ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 6 ప్రభాతవార్త :

ఈనెల 11వ తేదీన స్థానిక టిబి రోడ్డులోని ఐఎంఏ హాల్ నందు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని కొవ్వూరు రమేష్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొవ్వూరు రమేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొవ్వూరు రమేష్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ 21వ వార్షికోత్సవం సందర్భంగా జమ్మలమడుగు రోడ్డు లోని ఐఎంఏ హాల్ నందు ఉచిత లివర్, జనరల్ బాడీ చెకప్ మెడికల్ క్యాంప్ నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంప్ ను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ క్యాంప్ లో యశోద హాస్పిటల్ సికిం ద్రాబాద్ వైద్యులు హెపటాలజిస్ట్ ధర్మేష్ కపూర్, అసోసియేట్ హెపటాలజిస్ట్ వై. వి. భార్గవ్, ప్రొద్దుటూరు ప్రియ భావన హాస్పిటల్ వైద్యులు ఉమామహేశ్వర రెడ్డి, హరి ప్రియ పాల్గొని సేవలందిస్తారని, వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి ఉచి త పరీక్షలు, మందులు అందిస్తున్నామని వివరించారు. కావున ప్రొద్దుటూరు, పరి సర ప్రాంతాల ప్రజలు వారు ఈ వైద్యశిబిరాని న్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పార్కు, గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తాం

### కమిషనర్ వెంకట రమణయ్య



ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 6

ప్రభాతవార్త :

మునిసిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న గాంధీ పార్కులో ఉన్న గౌరు తిరుపతి రెడ్డి గ్రంథాలయాలన్ని అభివృద్ధి చేస్తామని మునిసిపల్ కమిషనర్ వెంక టరమణయ్య తెలిపారు. సోమవారం ఉదయం గ్రంథాలయంలో జరిగిన సమా వేశంలో స్వర్గీయ న్యాయవాది ఉదయకుమార్ సతీమణి సరోజా ఉదయ కుమార్ బీరువా, పాఠకులకు ఉపయేగపడె పుస్తకాలను బహూకరించిన ఆమెను అభినందించి సన్మానించారు. ప్రొద్దుటూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటి కార్య దర్శి జింకా సుబ్రమణ్యం విజ్ఞప్తిమేరకు గ్రంథాలయానికి గేటు, గ్రంథాలయబోర్డు, పాఠకుల సౌకర్యార్థం పనివేళలు ఉదయం 8నుండి 11వరకు సాయంత్రం 4 నుండి 7వరకు మార్చుతామని తెలియజేశారు. అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ పార్కుకు వచ్చే వృద్దులు, పిల్లలు గ్రంథాలయాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుభాషిణి, జింకా సుబ్ర మణ్యం, సాధు గోపాలకృష్ణ, లక్ష్మీ చిన్న కళావతి, ఆరవేటి చంద్రశేఖర్, కాశీవరపు వెంకటసుబ్బయ్య, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీదుకు తాత్కాలిక కమిటీ నియాకం

ప్రొద్దుటూరు, మార్చి 6 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పట్టణంలోని జామియా మసీదు మరియు కబరస్థాన్ అభివృద్ధి, ముస్లిం సోదరుల సమస్యల సత్వర పరిష్కారానికి 23 మందితో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించారు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 7 మంగళవారం రోజున ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దల పండుగ సందర్భంగా జాబియా మసీద్ పక్కన ఉన్న స్మశాన వాటికకు చేరుకొని వారి పెద్దలను స్మరించుకుంటూ ప్రార్థనలు జరుపుకునే నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్మశాన వాటికలో రోడ్లు అడ్డరోడ్ని విద్యుత్తు దీపాలు అమర్చేందుకు ఈ కమిటీ సత్వర చర్యలు తీసుకుంటుందన్నారు అలాగే మసీదు ఆవరణలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపడతారు అన్నారు జాబియా మసీ ద్ ప్రభుత్వ వక్ఫు బోర్డులో ఉన్నందువల్ల ప్రభుత్వ అనుమతితోనే సమస్యలు పరిష్కరించవలసి ఉందన్నారు. అలాగైతే ఆలస్యం అవుతుందని తలంచి ప్రభుత్వం జామియా మసీదు పాలకమండలి కమిటీని నియమించేంతవరకు సమస్యల సత్వర పరిష్కారానికి తాత్కాలిక కమిటీని నియమిస్తున్నామని పేర్కొన్నారు. తన నుండి ఎలాంటి సహాయం కమిటీ కోరిని చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కమిటీ సభ్యులుగా కరీముల్లా హాజీపీరా, జబీర్, రఫిక్, ఉప్పలూరు ఫిరోజ్, సుభాన్ భాష, అహ్మద్ హుస్సేన్, జాకీర్, అస్లాం, మున్నా, అయూబ్, రషీద్, దౌలా, పాలగిరి మహబూబ్బాషా, సిమెంటు మున్నా, నశ్యం ఖలందర్, వడ్ల ఫయాజ్, హిదాయత్, వడ్ల దాదా పీర్, చీపాటి ఇక్బాల్, గౌస్ మొద్దీన్ ఖాన్, క్లాసిక్ జాఫర్, నూరిలు ఉంటారన్నారు.

## ఆదమరిస్తే... అంతే గతి!

### ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

బద్వేలు అర్బన్, మార్చి 06 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ దేవరాయ నగర్ రామసుబ్బయ్య రైస్ మిల్లు వీధి చివరన సీసీ రోడ్డు పనులు పూర్తి చేపట్టారు. అయితే సీసీ రోడ్డుకు మధ్యలో ఉన్న మ్యాన్ హోల్ పైకప్పు వేయకపోవడంతో ఆ రహదారిలో వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి సమయంలో వాహనదారులకు మ్యాన్ హోల్ గుంతలు కనపడకపోవడంతో ఒక్కసారిగా ఆ గుంతలో వాహనాలు పడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నడి రోడ్డులో ఉన్న మ్యాన్ హోల్ గుంతల పైకప్పులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని సుమిత్రా నగర్ రైస్ మిల్లు సందు చివరన రోడ్డు మధ్యన ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్‌కు పైకప్పును వేసి ప్రమాదాలు జరగక ముందే అధికారులు చొరవ తీసుకోవాలి. ముఖ్యంగా రద్దీగా ఉండే ఏరియాలో తెల్లవారుజాము నుండి రాత్రి వరకూ చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఈ రహదారిలో పాదాచారులు, వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇటువంటి నేపథ్యంలో ప్రధాన రహదారి మధ్యలో మ్యాన్ హోల్‌కు పై కప్పు లేకుండా వదిలేయడం ద్వారా ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేక పోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్ పైన పైకప్పు ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. – నల్లదేశి రవీంద్ర యాదవ్.

## నేడు పుష్ప'గిరి' ప్రదక్షిణ

### - పలు గ్రామాల నుంచి పాదయాత్రగా బయలుదేరిన భక్తులు



కమలాపురం, మార్చి 6, ప్రభాతవార్త:

మార్చి 1న గిరి ప్రదక్షిణకు పీఠాధిపతి ముహూర్తం పెట్టి ఘనంగా ప్రారంభించారు. 60 సంవత్సరాల తరువాత గిరి ప్రదక్షిణ పున: ప్రారంభం అవడంతో నేడు పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణకు విశేష ప్రాచుర్యం ఉంది. సరిగ్గా అలాంటి కార్యక్రమమే పుష్పగిరిలో పున: ప్రారంభం కావడంతో పలు ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు.

**కొండ చుట్టూ రోడ్డు..**

కొండ చుట్టూ భక్తులు నడిచే విధంగా తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. కొండ చుట్టూ దాదాపు 12 కి.మీ నడవాల్సి ఉంటుంది. రాయలసీమ నలుమూలల గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రతి నెలా పౌర్ణమికి గిరి ప్రదక్షిణ నాటికి పెద్ద ఎత్తున ప్రచారం చేసేందుకు కూడా స్థానిక పెద్దల సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నారు.

## ప్రజల ఎల్ఐసి సొమ్మును కాపాడుకుందాం

### ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు

ప్రొద్దుటూరు, మార్చి 6 ప్రభాతవార్త :



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎల్ఐసి సొమ్మును ప్రైవేటు కంపెనీల కు పెట్టుబడులకు ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ఎల్ఐసి ని కాపాడుకుందాం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు పేర్కొన్నారు సోమవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూల నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పాలించిందని ప్రజలకు అవసరమైన ఎన్నో ప్రభుత్వ సంస్థలను అందించింది అన్నారు కానీ 8 బిజెపి నరేంద్ర మోడీ పాలనలో ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వేలు ఎయిర్పోర్టులు జాతీయ రహదారులు జీవిత బీమా సంస్థ తదితర వ్యవస్థలను నిర్వీర్యం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు దాచిపెట్టుకున్న ఎల్ఐసి సొమ్మును ప్రైవేటు కంపెనీలకు పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఖండించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ నజీర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఆయన తప్పు పట్టారు పట్టణ అధ్యక్షులు జిలాని భాష మాట్లాడుతూ గుజరాత్ వ్యక్తుల చేతుల్లో దేశ సంపదను పెట్టేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ మహిళా అధ్యక్షులు శ్యామల దేవి నాయకులు సూర్యుడు ప్రసాద్ జయమ్మ వెంకట లక్ష్మమ్మ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మూడు డివిజన్ల ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి



కడప వైద్యవిభాగం, మార్చి 6,

ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాల నుంచి మూడు డివిజన్ల ప్రజల వారికి కేటాయిం చిన స్థలాల్లో నివసిస్తూ ఉండేవారు. 2004లో 16, 17, 18 డివిజన్లో కడప నగరపాలక సంస్థలో విలీనమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎర్రముక్కపల్లి, విశ్వనా థపురం మధ్య గల రైల్వే ట్రాక్ మీద ఫ్లై ఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పట్లో నిధులు సైతం కేటాయించారని ఆ డివిజన్ల ప్రజలు తెలిపారు. సోమ వారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ రైల్వే వంతెన నిర్మాణానికి ఉన్న కట్టడాలను గుర్తించి వాటి తొలగింపునకు మార్కింగ్ కూడా వేశారన్నారు. రస్తాకు ఉత్తరం వైపున నిర్మాణాల తొలగింపు పూర్తయింది. రస్తాకు దక్షిణం వైపున అంటే విశ్వనాథపురం వైపు నిర్మాణాలు తొలగింపు ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. దీంతో ఒక వైపు చేపట్టిన ఆక్రమణల తొలగింపు నిరుపయోగంగా మారిందన్నారు. రైల్వే ఫ్లై ఓవర్ వస్తే సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని ఆశించిన 16, 17, 18 డివిజన్ల ప్రజల ఆశలు అడియాసలయ్యాయన్నారు. రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించి విశ్వనాథపురం, అంగడివీధి, తెలుగు గంగ కాలనీ తదితర ప్రాంతాల మీదుగా మాస్టర్ ప్లాన్ ప్రకారం రింగ్ రోడ్డు వరకు రహదారిని విస్తరిస్తే మూడు డివిజన్ల ప్రజలతో పాటు కడప నగరవాసులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి సాయికుమార్, ప్రతాప్, దిలీప్‌రెడ్డి, నరేష్, వీరబ్రహ్మం, మునీంద్ర, గంగాధర్ యాదవ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌లకు అండగా నవ్యాంధ్ర టూవీలర్ వెల్ఫేర్ అసోసియేషన్

కడప వైద్యవిభాగం, మార్చి 6,

ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా టూ వీలర్ మెకానిక్‌లకు టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ అండగా ఉంటుందని బహదూర్‌ఖాన్ తెలిపారు. చిలకలబావి వద్ద ఉన్న జీఎం కల్యాణమండపంలో టూ వీలర్‌ల మెకానిక్‌ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు భవాని శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బహదూర్ ఖాన్ మాట్లాడుతూ నవ్యాంధ్ర టూ వీలర్ మెకానిక్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ మెకానిక్‌లకు అన్ని విధాలుగా ఆదుకోవడానికి అసోసియేషన్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఒక మెకానిక్ ప్రమాదం జరిగితే ఒక నెల పాటు ఇంటి వద్ద ఉంటే రూ.5వేలు మెడికల్ ఖర్చు రూ.5వేలు, నిత్యావసర సరుకులను ఇస్తున్నామన్నారు. అదే విధంగా రెండు నెలలు ఇంటి దగ్గరే ఉంటే రెట్టింపు చొప్పున సాయం చేయడం జరుగుతోందన్నారు. మెకానిక్‌ల కుమార్తె వివాహానికి రూ.10వేలు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఆ సహాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అన్వర్‌బాషా, కర్నూలు నుంచి సలీం, నంద్యాల మహ్మద్ రఫీ, విజయవాడ భవానీ శంకర్, వలీ, శివనాగేశ్వరరావు, అసోసియేషన్ కడప జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, సెక్రటరీ కరీం, జాయింట్ సెక్రటరీ మౌలాలీ, ట్రెజరర్ అస్లాం, జిల్లాలోని తాలూకా మండల కమిటీ అధ్యక్షుడు సభ్యులు టువీలర్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

## క్రీస్తు మార్గమే సరైన మార్గం

### - అసోసియేషన్ ఛైర్మన్ చీకటి చార్లెస్

కడప వైద్యవిభాగం, మార్చి 6, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని నశించి పోయే ఆత్మలను రక్షించడమే సేవకుల బాధ్యత అని వైఎస్ఆర్ కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అన్నారు. గత ఆదివారం సిద్ధవటం మండలంలోని కడపాయపల్లెలో ఉన్న బేతనీయ ప్రార్థనా మందిరంలో ఆ చర్చీ పాస్టర్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోటపాటి ఫిలిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన చార్లెస్ మాట్లా డుతూ ప్రతి మనిషి మారు మనసు పొంది క్రీస్తు మార్గంలో నడవాలని హితవు పలికారు. పాస్టర్ పిలిప్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం విశ్వాసుల కోసం ప్రత్యేక కూడికలు ఉంటాయన్నారు. ఈ ప్రార్థనా కార్యక్రమంలో ప్రొద్దుటూరు పాస్టర్ విలియం, ప్రేమ్ కుమార్, నాగూరు దానం, వెంకటేష్, జె.ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్



పెద్దతిప్ప సముద్రం, మార్చి 6

ప్రభాతవార్త

ఈనెల 11న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తంబళ్లపల్లి నియోజకవర్గంలోకి వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు.నాయకులు. కార్యకర్తలు అభిమానులు. పాద యాత్ర కార్యక్రమం విజయవంతం చేయాలని తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జి.శంకర యాదవ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన పిటిఎం వద్ద కుమ్మర వారి పల్లె సమీపాన ఉన్న ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన తంబళ్లపల్లి నియోజకవర్గానికి లోకేష్ యువగళం పాదయాత్ర చేరుకుంటుందని అన్నారు. 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి. నియోజకవర్గ పరిశీలకులు రెడ్డివారి గురవారెడ్డి. ఎన్నికల పరిశీలకులు రాజశేఖర్ బాబు, మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. మండల కార్యదర్శి శివానంద. నిర్వాహక కార్యదర్శి మస్తాన్.మద్దయ్య గారి పల్లి హరి. ప్రభాకర. సుధాకర. సుబ్రహ్మణ్యం. రామాంజి .సుభద్రమ్మ. టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిలో పోషకాలు పెరగాలంటే ప్రకృతి ఎరువులు వాడాలి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 6,

ప్రభాతవార్త:



భూమిలో పంట సాగు చేసే ముందు పోషకాలు పెరగాలంటే ప్రకృతి ఎరువులు వాడాలని వ్యవసాయ సలహా సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. సోమవారం అప్పకొండయ్యగారిపల్లిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనం సాగు చేసేటప్పుడు కచ్చితంగా భూముల సారవంతాన్ని భూసార పరీక్షలు చేసి ప్రకృతి ఎరువులను వాడాలన్నారు. పంట సాగు చేసి కోతకు వచ్చే వరకు పొలాన్ని రైతు గమనించాలన్నారు. ప్రస్తుతం మండలంలో వేరుశనగ పంట దిగుబడి బాగా వచ్చిందని పంట కూడా ఆశాజనకంగా ఉందని ప్రకృతి ఎరువులు వాడకం వల్ల మంచి దిగుబడులు వస్తాయని ఆమె సూచించారు. ప్రతి రైతు శిక్షన పొంది ఇతర రైతులకు తెలియజేయాలన్నారు. మన చుట్టూ ఉండే ఆకులతో కషాయాలు తయారు చేసుకోవచ్చన్నారు. దీంతో ఘన ద్రవ జీవామృతం పొలానికి వాడడం వల్ల చీడపీడలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కాంతమ్మ, సిబ్బంది సరస్వతి, నాగార్జున, చంద్రమోహన్‌రెడ్డి, గంగిరెడ్డి, సాహిర్‌బాషా, నాగమణి, లక్ష్మీదేవి, అంజనమ్మ, వీరారెడ్డి, రామాంజులమ్మ, రెడ్డయ్య, వెంకట రమణ, రాజేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

కడప కార్పొరేషన్, మార్చి 6,

ప్రభాతవార్త:



అంగవైకల్యం, మానసిక దివ్యాంగులు, బుద్ధిమాంద్యం ఉన్న వారికి తమ వంతు సహకారం అందిస్తున్నామని శక్తి డయాగ్నోస్టిక్స్ సెంటర్ సిబ్బంది కె.దానమయ్య, కె.జగదీశ్వర్ రెడ్డి, నాగరాజులు తెలిపారు. సోమవారం కడప పాత రిమ్స్‌లోని ఆల్‌షిఫా వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక వికలాంగులకు బియ్యం, కందిపప్పు, సబ్బులు వంటి ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం కారణంగా ఎంతో తృప్తిగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో శక్తి డయాగ్నోస్టిక్ సెంటర్ స్టాఫ్, ఆల్‌షిఫా మానసిక వికలాంగుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## 16వ శతాబ్దం వినాయక విగ్రహం వెలికితీత

మైదుకూరు, మార్చి 6 ప్రభాతవార్త :



మైదుకూరు మండలం ఉత్సలవరం గ్రామంలో 16వ శతాబ్దం నాటి వినాయకుని విగ్రహం గుర్తించినట్లు చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. రమేష్ మాట్లాడుతూ విగ్రహం పుట్టా రామకృష్ణ, శీనుల పశువుల జాగాలో తూర్పు వైపు ఉందని తెలిపారు. ఆ శతాబ్దంలో ఇక్కడ దేదీప్యమానంగా వినాయకుని ఆలయం ఉండేదన్నారు. కాలక్రమేనా ఈ దేవాలయం శిథిలావస్థకు చేరి వినాయకుని ప్రతిమ కొంత వరకు మాత్రమే కనబడుతూ వచ్చిందన్నారు. గుప్తనిధుల కోసం తవ్వడంతో వినాయకుని విగ్రహం పూర్తిగా పైకి కనబడుతోందనీ తెలిపారు. ఈ విగ్రహంలో ఎడమ చేతిలో శంఖం, కుడి చేతిలో డమరుకం ఉన్నట్లు రమేష్ వివరించారు. విగ్రహం గురించి గ్రామ స్థానికుడు సుంకర మధుసూదన్ రెడ్డి తనకు చెప్పడంతో విగ్రహాన్ని పరిశీలించాలని బొమ్మిశెట్టి చెప్పారు. మైసూర్ పురావస్తు శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డికి విగ్రహం గురించి చెప్పానని రమేష్ తెలిపారు. దీంతో డైరెక్టర్ నిశితంగా పరిశీలించి ఇది 16వ శతాబ్దందని తేల్చి చెప్పినట్టు రమేష్ విశధికరించారు.

## మానవత్వం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ దశరథ

రాయచోటి రూరల్, మార్చి 6, ప్రభాతవార్త:



పీలేరు మండలానికి చెందిన వెంకట సుబ్బయ్య అనే రెండు కాళ్లు లేని వికలాంగుడు తనకు ఉపాధి కల్పించాలని సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించేందుకు వచ్చాడు. కలెక్టర్‌కు అర్జీ సమర్పించిన తరువాత తిరిగి ఇంటికి వెళ్లేందుకు కలెక్టర్ ఛాంబర్ నుంచి బస్టాప్ వరకు మధ్యాహ్నం 2 గంటలకు మండుటెండలో దోగాడుకుంటూ రోడ్డుపైన వెళ్తున్నాడు. ఇతనిని ద్విచక్రవాహనదారులందరూ చూస్తున్నా ఏ వాహనదారుడిని అడిగినా వికలాంగుడిని ఎక్కించుకోలేదు. ఈ విషయాన్ని గమనించిన రాయచోటి అర్బన్ కమాండ్ కంట్రోల్ హెడ్ కానిస్టేబుల్ దశరథ (హెచ్‌సీ 817) వెంకట సుబ్బయ్య ఆ వికలాంగుడిని తన స్కూటీలో ఎక్కించుకొని రాయచోటి బస్టాండుకు తీసుకెళ్లి పీలేరు బస్సు ఎక్కించి తన మానవత్వం చాటుకున్నాడు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే గుణం ఎంతో గొప్పది. ఇలా సమాజంలో మనం కూడా తోటి వారికి చేతనైనా సాయం చేసి ఆదుకుందాం..!

## ప్రతి వర్షపు నీటి బొట్టును కాపాడుకోవాలి

రాయచోటి రూరల్, మార్చి 6, ప్రభాతవార్త:

ప్రతి వర్షపు నీటి బొట్టును కాపాడుకోవాలి. అప్పుడే మన భవిష్యత్తు తరాలకు నీటిని అందించగలమని నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువ అధికారి మణికంఠ పిలుపునిచ్చారు. రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ వాటర్ మిషన్ మినిస్ట్రీ ఆఫ్ జల్‌శక్తి ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో క్యాచ్ ది రైన్ అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువ అధికారి మణికంట మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వచ్చే ప్రతి వర్షపు నీటి బిందువును కాపాడాలి. సద్వినియోగం చేసుకోవాలి అప్పుడే మన భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న డ్వామా ఏపీవో బాలమునెయ్య మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునే అనేక పద్ధతుల ద్వారా మనం భూగర్భ నీటిని పెంచే అవకాశాలున్నాయని తెలిపారు. క్యాచ్ ది రైన్ అనే కార్యక్రమం ద్వారా యువతకు తమ బాధ్యతను గుర్తు చేశారన్నారు. అంతే కాక మీ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు తవ్వడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోకుండా చేయగలమని కళాశాల ప్రిన్సిపల్ మునెయ్య నాయక్ అన్నారు. కార్యక్రమంలో వీరబల్లి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నంగా వర్షపు నీటిని కాపాడుకోవాలని తెలిపారు. మనదేశంలోని భూగర్భ జలాలను జాగ్రత్తగా నిల్వ చేయాలని శ్రీ వెంకటేశ్వర యూత్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సోమల వెంకటేశ్వర అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్ర సేవా కార్యకర్తలి బాలాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివోహం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 6,

ప్రభాతవార్త:



స్థానిక శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శివోహం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు పాల్గొన్నారు. శివోహం కమిటీ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కమిటీ ఆర్గనైసింగ్ సెక్రెటరీ కనపర్తి త్రివిక్రమ్ రెడ్డి దంపతులు ఈ అన్నదానానికి సహకారం అందజేసినట్లు దాదాపు 500 మంది పేదలు,భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు మురికూటి సూర్య నారాయణ రెడ్డి, నారాయణ, సభ్యులు విజయకుమార్, లింగా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## సమాధులను సందర్శించడం పుణ్యకార్యం

### - పీఠాధిపతి ఇలియాస్ బాషా ఖాద్రి

కడప ఏడురోడ్లు, మార్చి 6, ప్రభాతవార్త:



షబ్ ఏ బరాత్ రాత్రి ముస్లింలు మసీదులలో నఫీల్ నమాజులు చేసుకున్న తరువాత అర్ధరాత్రి స్మశాన వాటికలోకి వెళ్లి తమ పూర్వీకుల సమాధులను సందర్శించి వాటిపూ పూలు చల్లి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, స్వర్గం ప్రాప్తి కావాలని దైవాన్ని ప్రార్థించడం పుణ్య కార్యమని హజరత్ సయ్యద్‌షా గౌస్ శర్మద్ ఖాద్రి ఆస్థాన పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి ఉపదేశించారు. మహ్మద్ ప్రవక్త వారు ఆచరించిన విధానాల్లో ఇదొకటి అని ప్రామాణిక గ్రంథాల ద్వారా తెలియవచ్చిందన్నారు. ప్రతి ముస్లిం ఈ విధానాన్ని తప్పక ఆచరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ పవిత్ర రాత్రి ప్రార్థనలు, ఖురాన్ పఠనం చేసిన వారి కోరికలు అల్లాహ్ తహల మన్నిస్తాడన్నారు. ముస్లిం సోదరులు ఇటువంటి పుణ్య కార్యాలయాల్లో పాల్గొని దైవ కారుణ్యాన్ని పొందాలని కోరారు.

## ఘనంగా జరిగిన బిస్మిల్లా షా ఖాద్రి దర్గా 258వ గంధోత్సవాలు

కడప ఏడురోడ్లు, మార్చి 6,

ప్రభాతవార్త:



సిద్దవటం పరకోటలో వెలసిన చారిత్రాత్మకమైన హజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షాఖాద్రి దర్గా 258వ గంధోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా మగ్దూం పీర్ ఖాద్రి సాహెబ్ దర్గాలో పూల చాదర్లు సమర్పించి షీర్జా ఫాతెహా చేసి ప్రార్థనలు చేశారు. అలాగే వంశ పారంపర్యంగా జవహర్ బాషా ఖాద్రి ఇంటి నుంచి ఊరేగింపుగా గంధం కళవాన్ని తీసుకొచ్చి దర్గాలో గంధం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ముస్లిం ప్రముఖులు, భక్తాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు.

## సమ్మిట్ గొప్ప సక్సెస్

### - ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, మార్చి 6,

ప్రభాతవార్త:





కమలాపురం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక సమ్మిట్ విజయవంతం కావడం హర్షనీయమన్నారు. ఆంధ్రాకు రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. పెద్ద పెద్ద పారిశ్రామిక దిగ్గజాలు ఆదాని గ్రూప్, రిలయన్స్ గ్రూప్స్ లాంటి వారు మరెందరో సమ్మిట్‌లో పాల్గొనడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని తీరు బట్టి, వ్యవహార శైలిని బట్టి పారిశ్రామిక దిగ్గజాలు పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టడం సంతోషకరమన్నారు. గతంలో చంద్రబాబునాయుడు చేసిన పారిశ్రామిక సమ్మిట్‌లలో కాశ్మీర్‌లో స్వెట్టర్లు అమ్మే వారిని తెచ్చి షూటూ బూటు వేసి పాల్గొనడం జరిగిందని ఎద్దేవా చేశారు. ఆయన చేసినది మసి పూసి మారేడు కాయ చేసినట్లు అభివర్ణించారు. వెయ్యి కి.మీ మేర సముద్ర తీరం పొడవునా సిక్స్ లైన్ సాగరమాల రోడ్డును త్వరితగతిన పూర్తి చేస్తామన్న నితిన్ గడ్కరీ, ఏపీకి రాబోయే ఎగ్జిక్యూటీవ్ రాజధాని వైజాగ్, పరిశ్రమలు పెట్టడానికి సరైన సదుపాయాలు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కల్పించడంతోనే పారిశ్రామిక దిగ్గజాలు ముందుకు వచ్చారని తెలిపారు. సమ్మిట్ విజయవంతం అయినందుకు సహకరించిన అధికారులకు, నాయకులకు మంత్రులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## అనాథ వృద్ధులకు వస్త్రాలు వితరణ

బద్వేలు అర్బన్, మార్చి 06

ప్రభాతవార్త :



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే అనాథ వృద్ధులకు ప్రముఖ వ్యాపారవేత్త కొలిశెట్టి మహేష్ బాబు, సతీమణి కీర్తి కుమారుడు హెత్విక్ సాయి జన్మ దినోత్సవం పురస్కరించుకొని చీరెలు, పంచలు, లుంగీలతో పాటు రుచికరమైన భోజనం, పండ్లు, స్వీట్లను వారి చేతుల మీదుగా అందజేశారు. అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు వస్త్ర దానం చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజులలో అనాథ వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి సుబ్బరత్నమ్మ, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ మరియు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9నమండలసర్వసభ్యసమావేశం

పెద్దమండ్యం మార్చి 6 ప్రభాతవార్త

ఈ నెల9గురువారం మండలసర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో శ్రీధర్‌రావ్ తెలిపారు.ఈసమావేశానికి ఎంపిపి పూర్ణచంద్రిక అధ్యకృతన జరుగుతుందని అందరు మండలస్థాయి ప్రజాప్రతినిధులు, హాజరు కావాలని మండలంజరుగుతన్న సంక్షేమకార్యక్రమాల అమలు వారిశాఖల అభివృద్ధి తదితర వివరాలతో హాజరుకావాని కోరారు.అలాగే చేపట్టవలసిన సంక్షేమ కార్యక్రమాలపై దిశానిర్దేశం ఉంటుందని అందరు అధికారులు సర ్పంచులు, ఎంపి టీసీలు, కోఆప్షన్‌సభ్యులు హాజరుకావాలని కోరారు.

## మహిళా ఉద్యోగినీలకు ఆటల పోటీలు..

కడప కార్పొరేషన్, మార్చి 6,

ప్రభాతవార్త:



ఉల్లాసానికి, ఉత్సాహానికి, ఆరోగ్యానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బబి.శ్రీనివాసులు, ఏపీఎన్జీవో జిల్లా మహిళా విభాగం ఛైర్మన్ శాంతమ్మలు అన్నారు. 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం కడపలో జియోన్ కాలేజీ మైదానంలో తిరుమల రావు ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. షాట్‌పుట్, డిస్క్‌త్రో, మ్యూజికల్ ఛైర్స్, రన్నింగ్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవిశంకర్, కోశాధికారి నిత్య, జిల్లా జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ పద్మనాభ రావ్, ఎన్.దేవదానం, మహిళా విభాగం కన్వీనర్ భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల జ్యోతి, సిటీ ఛైర్మన్ గౌరీ, కన్వీనర్ జ్యోతి, పద్మజ, లలిత, పద్మావతి, మహిళా నేతలు భగీరథి, ప్రసన్న, రాణి, లక్ష్మి, షాహిదాబేగం పాల్గొన్నారు.

## 6 మంది జూదరులు అరెస్టు

ముద్దనూరు, మార్చి 6, ప్రభాతవార్త:

సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి ఉత్తర్వులు మేరకు, ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని కంపచెట్లల్లో జూదం ఆడుతున్న మొత్తం ఆరు మందిని అరెస్టు చేసినట్లు ముద్దనూరు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.తమ సిబ్బందితో పాటు, ముద్దనూరు స్పెషల్ ఇన్ఫోస్‌మెంట్ బ్యూరో సిబ్బందితో కలిసి కొర్రపాడు గ్రామ సమీపంలో జూదమాడు తున్న వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 11, 200/ నగదును, అలాగే 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ముదునూరు ఎస్సై తెలిపారు.

**పాసుపోర్టు పోయినది**

కొండా శ్రీనివాసులు s/o కొండా సుబ్బరామయ్య డొ.నెం. 3/29, అడపూరు (గ్రా), మత్రిపల్లి, నందలూరు (మ), అన్నమయ్య జిల్లా, ఎ.పి. పాసుపోర్టు పోయినది. నెం.X0577297, మా ఇంటి నుండి బైక్‌లో రాజంపేట మన్నూకు ప్రయాణిస్తుండగా పాస్ పోర్టు పోయినది. దొరికిన వారు పై అడ్రస్సుకు తెలుపగలరు.

## కాలువల పూడికపై సబ్‌కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**



సిటిఎం పెద్దచెరువు సాగునీటి కాలువల పూడికపై రైతులు సిపిఐ, రైతుసంఘ నాయకులతో కలిసి సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తవారిపల్లె, పోతబోలు పంచాయితీలకు చెందిన రైతులు సిటిఎం పెద్దచెరువు కింద పంటసాగు చేసే భూములు 3వేల ఎకరాల వరకు ఉన్నాయన్నారు. తిరుపతి హైవే రోడ్డుకు సంబంధించి రైతులు భూములు ఇవ్వడం జరిగిందన్నారు. హైవే రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ రోడ్డుకు ఓవైపు ఉన్న భూములకు పోవడానికి, నీటి కాలువలుప ఊడ్చుతున్నారని దీని వల్ల 500ఎకరాలు బీడుగా మారే ప్రమాదం ఉందన్నారు. చెరువునిండా నీరు ఉన్నా కాలువలు లేకపోవడం వల్ల పంటసాగుకు నోచుకోలేదన్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి కాలువలు పూడ్చకుండా నీటిసౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు నాయకుడు క్రిష్ణమూర్తి, సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, మురళీలు పాల్గొన్నారు.

## రేపు మదనపల్లెకు ఎస్‌సి కమీషన్ ఛైర్మెన్ రాక

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఎస్‌సి కమీషన్ ఛైర్మెన్ ఎం.విక్టర్‌ప్రసాద్ బుధవారం మదనపల్లెకు విచ్చేయనున్నట్లు బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలోని మిషన్‌కాంపౌండ్‌లో ఉన్న సిఎస్ఐ కమ్యూనిటి హాలునందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈవేడుకలకు ఎస్‌సి కమీషన్ ఛైర్మెన్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారన్నారు. ఛైర్మెన్‌తో పాటు ఎమ్మెల్యే నవాజ్‌బాషా హాజరు అవుతారన్నారు. బాస్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు మహిళలు హాజరు కావాలన్నారు. సభ అనంతరం ఛైర్మెన్‌కు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతబోలు రెడ్డప్ప, బురుజు లక్ష్మీనారాయణ, కెవి.రమణ, ముత్యాలమోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**



మదనపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు రోజులు పాటు చేపట్టే యువగళం పాదయాత్రకు సంబంధించి సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే, సంఘం డెయిరీ వ్యవస్థాపకులు దూలిపాలెం రవీంద్ర చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎన్‌ఆర్‌ఐ కొణిదల లోకేష్ టీమ్ సభ్యులు నిరుజన్న నాని, వంశీ మాట్లాడుతూ పాదయాత్రకు సంబంధించి ఇంటింటా కరపత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ఓ ప్రభంజనంలా సాగుతుందన్నారు. ఎన్‌ఆర్‌ఐ లోకేష్ టీమ్ సభ్యులు 15వేల ఇండ్లకు కరపత్రాలను పంచడంతో పాటు టీషర్టులు, టోపీలు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేస్తున్న వీరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పెరవలి నవీన్, రాటకొండ రాజేష్, మహేష్‌లు పాల్గొన్నారు.

## 10న మదనపల్లెలో లోకేష్ బహిరంగ సభ

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**

యువగళం పాదయాత్ర సందర్భంగా మదనపల్లెలో ఈనెల 10న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం బహిరంగసభ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. పట్టణ సమీపంలోని అన్నమయ్యసర్కిల్, రంగనాథ్ పెట్రోల్ బంకు వద్ద బహిరంగసభ శుక్రవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించబడు తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## అత్తింటివారిపై వేధింపుల కేసు నమోదు

**మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త :**

ఓ వివాహిత ఫిర్యాదు మేరకు అత్తింటివారిపై వరకట్న వేధింపులు కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ చెప్పారు. ఆయన కథనం మేరకు మదనపల్లె రూరల్ మండలం సిటిఎం పంచాయితీ వంకవడ్డిపల్లెకు చెందిన నందినికి ఐదేళ్ళ క్రితం పీలేరుకు చెందిన రవికుమార్‌తో వివాహమైంది. వీరికి మూడేళ్ళ కుమారుడు కలడు. ఈ నేపథ్యంలో వివాహ సమయంలో 250గ్రాముల బంగారు నగలు, రూ.2లక్షలు నగదు కట్నకానుకలుగా ఇచ్చారు. ఈ క్రమంలో కొద్దిరోజుల పాటు దంపతులు కాపురం సజావుగా సాగింది. తరువాత పుట్టింటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలంటూ నందినిని అత్తింటివారు వేధించడం మొదలుపెట్టారు. ఇటీవల అలిగి పుట్టింటికి వచ్చిన ఈమె అత్తింటివారిపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు రవికుమార్, తల్లి కుమారులపై సోమవారం వరకట్న వేదింపులు కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

## నమ్మించి మోసం చేశాడని ఫిర్యాదు

**మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త :**

టిటిడిలో ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బు తీసుకొని మోసం చేశాడంటూ ఓ బాధితురాలు రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పట్టణంలోని దిగువ కమ్మపల్లెకు చెందిన మనోహర్ బార్య అన్నపూర్ణ బిటెక్ పూర్తి చేసింది. ప్రైవేటు ఉద్యోగిగాపనిచేస్తోంది. ఈ నేపథ్యంలో పెద్దమండ్యం మండలం బండెమ్మ దిగువపల్లెకు చెందిన దార్ల పెద్దరెడ్డెప్ప మూడేళ్ళకిందల మనోహర్‌కు పరిచయం ఆయ్యారు. అన్నపూర్ణకు టిటిడిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి బాధితుల నుంచి లక్షరుపాయలు నగదు తీసుకొన్నాడు. తరువాత రోజులు గడిచినా ఉద్యోగం ఇప్పించకపోగా, మనిషి కనపడకపోవడంతో భార్యాభకర్తలకు అనుమానం వచ్చింది. వారిపై విచారణ చేయగా పెద్దరెడ్డప్ప మోసగాడని తేలింది. ఉద్యోగాలు ఇప్పిస్తానని చాలామందిని నమ్మించి మోసం చేసినట్లు తెలుసుకొన్న అన్నపూర్ణ సోమవారం పెద్దరెడ్డన్నపై రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లబ్దిదారులకు సౌకర్యంగా బోర్లు

**పీలేరు, మార్చి 6 ప్రభాతవార్తః**



మదనపల్లె మార్గంలోని ఏపీఐఐసీ లేఔట్‌లో ఇళ్లు నిర్మిస్తున్న లబ్దిదారులకు సౌకర్యంగా తాగునీటి బోర్లు ఏర్పాటుచేస్తామని పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. సోమవారం కాలనీ లో ఆర్‌డబ్ల్యూయస్ఇంజినీర్, జియాలజిస్టులతో కలిసి బోర్లు తవ్వకానికి సర్వే చేశారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ త్వరలో మరో 5వేల మందికి ఇదే లేఅవుట్‌లో పట్టాలు ఇచ్చేందుకు ఎంపీ మిథున్‌రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారులకు టోకన్లు పంపిణీ చేస్తామని వివరించారు. కార్యక్రమంలో హరి, మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతు వాహనంపై వెంకటేశ్వరస్వామి దర్శనం

**రామసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలంలోని చెంబకూరు పంచాయితీ కేంద్రంలో వెలసియున్న శ్రీ గట్టు వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా వేంకటేశ్వరస్వామి హనుమంతు వాహనంపై దర్శనమిచ్చారు. ఈ వాహనాన్ని పురవీదుల గుండా తిప్పి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామస్థులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ముక్కంటేశ్వరుని ఉత్సవాలు

**బిసిసెల్ అధ్యక్షులు తిమ్మయ్య**

**రామసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త :**



మండలంలోని ఊలపాడు పంచాయితీ నరసాపురం గ్రామంలో ప్రముఖ శ్రీ ముక్కంటేశ్వర స్వామి ఉత్సవాలు బిసిసెల్ అధ్యక్షులు తిమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు మూడురోజులు పాటు జరగనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలోనూ బంధువుల సందడి నెలకొని ఉంటుంది. స్వామి వారి ఆలయంలో కదిరిపున్నమి సందర్భంగా నేటి నుంచి మూడురోజులు అంతరంగ వైభవంగా నిర్వహించి భక్తులు మొక్కలు తీర్చుకోనున్నారు. ఈ తిరునాలకు ఆంధ్రా, కర్నాటక, ఇతర ప్రాంతాల న ఉంచి ప్రనజలు అత్యధిక సంఖ్యలో విచ్చేస్తారు. తిరునాళ్లలో గారడిబొమ్మలు, తొలుబొమ్మలాటలు, చెక్కభజనలు, కోలాటాలు, భాజాభజంత్రీల నడుమ స్వామివారిని పల్లకిలో పురవీధుల్లో ఊరేగింపు చేస్తారు.

## మిట్స్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**కురబలకోట, మార్చి 6 ప్రభాతవార్త :**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఐకన్సారిగేషన్ కంప్యూటర్ ల్యాబ్‌ను కళాశాల ఈడి కీర్తి నాదేళ్ళ ప్రారంభించారు. 75కంప్యూటర్లతో 32జిబి ర్యామ్, 2.0జిహెచ్ ఇంటెల్‌ప్రాసెసర్ 2జిబి హార్డ్ డిస్కెలతో ఐకన్సారిగేషన్ కంప్యూటర్లను ఈ ల్యాబులో ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. అర్థిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటాసైన్స్‌కు సంబందించిన అత్యాధునికమైన సాఫ్ట్‌వేర్‌లు అందులో పనిచేసే విధంగా ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ రామనాథన్, కమాల్‌బాషా, విభాగాదిపతి చొక్కానాదం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సైన్స్‌మేళాలో శ్రీచైతన్యటెక్నో స్కూల్ విద్యార్థులు ప్రభంజనం

**మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త:**



పట్టణంలోని మల్లికార్జున సర్కిల్ వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నోస్కూల్ మొదటి బ్రాంచ్‌లోని విద్యార్థులు సైన్స్‌మేళాలో మెరుపులు మెరిసి ప్రభంజనం సృష్టించారు. పట్టణంలోని ఇటీవల జరిగిన జాతీయ సైన్స్‌మేళాలో స్కూల్‌కు చెందిన విద్యార్థులు సుమారు వందమంది వరకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకొన్నారు. మొదటిస్థానం సాధించిన విద్యార్థులకు బంగారు, ద్వితీయస్తానం కాంస్యం, మూడవ స్థానం వారికి రజితం వంటి పథకాలతో పాటు ప్రసంసాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదువుతోపాటు ఇలాంటి సైన్స్‌మేళాలను నిర్వహించి మరింత ఉన్నత స్థానాలకు ఎదుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి, డీన్‌లు పాల్గొన్నారు.

## వైసిపిలో కష్టపడిన వారికి గుర్తింపు లేదు

**పార్టీకోసం కష్టపడిన ఫలితం శూన్యం**

**కలికిరిలో సైకిలెక్కిన సర్పంచ్ ప్రతాప్‌కుమార్**

**కలికిరి, మార్చి 6 ప్రభాతవార్త :**



నేను రాజకీయాలలో 40సంవత్సరాలుగా ఉన్నాను. పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి టిడిపిలో ఉన్నప్పుడు టిడిపిలో, ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్ళినపుడు ప్రజారాజ్యంలోనూ, వైసిపిలోకి వెళ్ళినపుడు వైసిపిపార్టీలోకి వెళ్ళి ఆయనకు అండగా ఉంటూ గత 40ఏళ్ళుగా సేవ చేసి గెలిపించినప్పటికి ఆయన తమకు గుర్తింపు ఇవ్వకపోగా తనను ఎన్నో అవమానాలకు గురిచేసి భాదపెట్టడం జరిగిందన్నారు. వైసిపిలో కష్టపడిన వారికి గౌరవం లేదని, భజనపరులకే గౌరవం ఉందని అందుకే వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కలికిరిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేస్ నిర్వహించిన యువగళం పాదయాత్రలో పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం యువనేత నారాలోకేష్ కలికిరి వైసిపి సర్పంచ్ ప్రతాప్‌కుమార్‌రెడ్డికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి 2వేలమంది తన అనుచరులతో చేరారు. అదే విధంగా మునొళ్లపల్లె పంచాయితీ వైసిపి నాయకులు కోటకొండ రవికుమార్ యువనేత నారాలోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకొన్నారు. రవికుమార్‌కు టిడిపి కండువా కప్పి టిడిపిలోకి స్వాగతం పలికారు. అదే విధంగా మార్కెట్‌యార్డు డైరెక్టర్ బుజ్జి తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే విధంగా కలకడ మండలం వెనుగొండపాలెం మాజీ ఎంపిటిసి శ్రీనివాసులునాయుడు టిడిపిలో చేరారు. కలికిరి మండలం మహల్‌కు చెందిన వైసిపి సీనియర్ నాయకుడు వై.కుమార్‌రెడ్డి యువనేత నారాలోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకొన్నారు. వారికి నారాలోకేష్ టిడిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలికిరి సర్పంచ్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి వారు మండలంలో చేస్తున్న అరాచకాలపై దుమ్మెత్తిపోశారు. 40ఏళ్ళుగా నల్లారి కుటుంబానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలో పనిచేశానని కానీ ఏనాడు నల్లారి కుటుంబం తనకు అన్యాయం చేయలేదని తనను ఇబ్బందికి గురిచేయలేదన్నారు. పీలేరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి ఎమ్మెల్యేగా కిషోర్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొంటామన్నారు. వేలాది మంది నాయకులు, ప్రజలు, కార్యకర్తలు హాజరై పాదయాత్రలో పాల్గొని యువగళం పాదయాత్రను విజవయంతం చేశారు.

## పౌర్ణమికి పుష్పగిరి గిరిప్రదక్షిణ

**కడప కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త:**

పౌర్ణమి సందర్భంగా మంగళవారం పుష్పగిరి గిరి ప్రదక్షిణ భక్తులు చేయనున్నట్లు శ్రీ పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేవా సమితి కమిటీ సభ్యులు భారవి, వేణుగోపాల్, మునగా సతీష్, సునీల్, ఎమ్మెస్ గాంధీ, విజయ్ బట్టర్ తెలిపారు. దాతల సహకారంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భక్తులు తమ వవెంట వాటర్ బాటిళ్లను, రెండు జతల సాక్సులను స్వచ్చందంగా తెచ్చుకోవాలని కోరారు. సాక్సులు లేని వారు చెప్పులతో నడవవచ్చు. భక్తులు ఉదయం 7 గంటల నుంచి 7.30 గంటల లోపు పుష్పగిరి చెన్నకేశవ ఆలయం దగ్గరికి చేరుకోవాలన్నారు.

## కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**రాయచోటి టౌన్.మార్చి06 ప్రభాతవార్త**




పేదల ఇళ్ల స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదరి ్శ సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం రాయచోటి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో పేదలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని చెర్లోపల్లి గ్రామం ఏజి గార్డెన్ లో 2010-12 సంవత్సరాలలో నిరుపేలకు నివాస స్థల పట్టాలు మంజూరు చేశారన్నారు. అయితే చాలా మంది పేదలు ఆర్థిక స్థోమత లేక వారికి కేటాయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో భూ కబ్జాదారులు ఆ స్థలాలపై కన్నేసి చోటా మోటా నాయకులు పలుకుబడితో రెవెన్యూ అధికారులు సహకారంతో నివాస స్థలాలను కబ్జా చేసి లక్షల నుంచి కోట్ల రూపాయలు అక్రమంగా విక్రయించి సొమ్ము చేసుకుంటూ అందులో రెవెన్యూ యంత్రాంగానికి వాటా చెల్లిస్తూ నివాస స్థల డిపొరాలు ఎప్పటికప్పుడు మారుస్తూ నకిలీ పత్రాలు తయారు చేసి ఒక్కొక్క లబ్దిదారుడు నుంచి లక్ష రూపాయల తీసుకుని రాజకీయ నాయకులుకు రెవెన్యూ అధికారులకు ముట్టచెబుతూ వారి అండదండలతో పేదల ఇళ్ల స్థలాలను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని కాలనీల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి ఈ అక్రమాలకు కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతకమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు, సిపిఐ పట్టన నాయకులు పుల్లయ్య, స్థానిక నాయకులు కేశవరావు. హరి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీల తీరుతో పింఛనుదారులు ఇక్కట్లు

**చిట్వేలి, మార్చి 6 ప్రభాతవార్త**

పరిపాలన సులభతరం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిన కార్యాచరణలో మాత్రం కొందరు వాటిని వెనక్కు నెట్టుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఒకటో తారీఖు నుంచి నాలుగో తారీఖు వరకు ప్రతినెలా పింఛను పొందేందుకు గడువు నిర్ణయించింది. అది తప్పితే ఆ నెల లబ్దిదారుడు పింఛను కోల్పోయినట్లే. కాగా ఒక్కరోజు వ్యవధిలో తమకు అప్పజెప్పిన కుటుంబాల పింఛనుదారులకు పింఛను పంపిణీ చేసే అవకాశం ఉన్న కొందరు వాలంటీర్లు వ్యవహరిస్తున్న తీరు తమకు అందాల్సిన నెలవారి పింఛను కోల్పోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇది ఏ ఒక్కచోట కాదు చిట్వేలి మండలవ్యాప్తంగా ప్రతినెలా ప్రతి గ్రామంలో కొందరు పింఛను అందక ఇబ్బంది పడుతున్నారన్నది వాస్తవం. వేలిముద్ర పడకపోవడం కారణంగా చూపి వాలంటరీ తమపని కాస్త ముగించేస్తున్నారు. అయితే వయస్సుమళ్లిన వృద్ధులకు వేలిముద్రలు పడకపోయినప్పటికి కంటి చూపు ఐరిస్ విధానంతో కూడా పింఛను ఇచ్చే సౌలభ్యం ప్రభుత్వం కల్పించింది. ఇన్ని ఉన్నా మాకు ఏమి తెలియదు అన్నట్లు మీ వేలిముద్ర పడలేదు మీకు ఈనెల పింఛను అందదు అని చెప్పడమే తప్ప సంబంధిత విషయాన్ని తమ పైఅధికారికి తెలపడం ప్రత్యామ్నాయం ఆలోచించడం చేయడం లేదనేది లబ్దిదారుల విమర్శ. కాగా కొందరు 2750 తక్కువ చేసి ఇస్తున్నారన్న వార్తలు అక్కడక్కడ వినిపిస్తూ ఉన్నాయి. ఏది ఏమైనా మండల అభివృద్ధి అధికారి పింఛను పంపిణీపై ప్రత్యేక దృష్టిని నిలిపితే తప్ప లబ్దిదారులందరికి న్యాయం చేకూరదనేది వాస్తవం. సోమవారం రోజున స్థానిక మండల పరిధిలోని కెఎస్ అగ్రహారం నందు ఓ వాలంటరీ వ్యవహరించిన తీరుతో ఇద్దరు వృద్ధులు ఈనెల పింఛను వదులుకోవాల్సిన పరిస్థితి. మరికొన్నిచోట్ల గ్రామ పరిధిలో ఉన్న చోటా నాయకులు అర్హులకు పింఛను ఇప్పించడంలో కాస్త సహాయం చూపుతూ ఫలితంగా తొలిసారిగా వచ్చే నెల పింఛను మాకే ఇవ్వాలి అన్న విధానాన్ని అవలంభిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు, కుటుంబ ఆసరా కోసం ప్రతినెలా ఒకటో తారీఖున ఇచ్చే పింఛను విధానాన్ని పక్కదారి మరలకుండా ఉన్నత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**దువ్వూరు, మార్చి 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామం వద్ద ఉన్న గుత్తిశాల వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాగర్ యాదగిరి(36) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదుకు చెందిన సాగర్ యాదగిరి ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి తిరుపతిలో ఒక ఫొటోగ్రఫీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా గుడిపాడు సమీపంలోని గుత్తి శాల వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడింది. వెంటనే యాదగిరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైకాపా ప్రభుత్వంలో బీసీలకు తీరని అన్యాయం

**బీసీ సోదరుల సమావేశంలో నారాలోకేష్**

**పీలేరు, మార్చి 6 ప్రభాతవార్తః**

పీలేరులో నారాలోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరు నియోజకవర్గం పరిధిలో రెండవ రోజు మండలంలోని వేపులబైలు గ్రామం సమీపంలోని కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నారాలోకేష్ బీసీ రాష్ట్ర కార్యదర్శి పురం రామమూర్తి , వసంతరాజా అధ్యక్షతన బీసీ సోదరుల సమావేశం జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం లో బీసీలకు జగన్‌మోహన్‌రెడ్డి తీరని అన్యాయం చేశారన్నారు. బీసీ కార్పోరేషన్ నిధులు పక్కదారి పట్టించి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారని మండిపడ్డారు. కార్పోరేషన్ ఛైర్మన్ కూర్చోవడానికి కనీసం కార్యాలయం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా హయాంలో బీసీలకు కేబినేట్ హోదా కల్పిస్తూ సముచిత స్థానం కల్పించామన్నారు. తెదేపా ప్రభుత్వం వస్తే కచ్చితంగా బీసీలకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటానని నారాలోకేష్ బీసీ సోదరులకు హామీ ఇచ్చారు.

## పంజా విసురుతున్న మరో మహమ్మారి ఇన్‌ఫ్లూఎంజా

**కడప ఏడురోడ్లు, మార్చి 6, ప్రభాతవార్త:**

దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో విజృంభిస్తున్న ఇన్‌ఫ్లూఎంజా ప్రతి ఇంటిలోనూ ఎవరో ఒకరు ఈ మహమ్మారితో బాధపడుతున్నారు. ఇది అంటు రోగం లాంటిది. ఒకరితో ఇంకొకరికి ఇలలా ఇంటిల్లిపాదికి పాకుతుందని జాగ్రత్తగా ఉండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు సూచించారు. ఈ వ్యాధి హెచ్-3 ఎన్-2 వైరస్ వల్ల సోకుతుందని ఇండియన్ కౌన్సిల్ మెడికల్ రీసెర్చ్ వారు నిర్ధారించారు. దేశ వ్యాప్తంగా జ్వరం, దగ్గు, జలుబు, వికారం వంటి కేసులు పెరుగుతున్నాయి. ఈ వ్యాధి నేపథ్యంలో విచక్షణారహితంగా యాంటీ బయాటిక్స్ వాడొద్దని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) సూచించింది. రోగులకు ఉన్న లక్షణాల ఆధారంగా చికిత్సను సూచించాలని వైద్యులను కోరింది. ఈ ఇన్ఫెక్షన్ సాధారణంగా ఐదు నుంచి ఏడు రోజుల్లోపే తగ్గిపోతుందని సీజనల్ జ్వరాలు మూడు రోజుల్లోనే తగ్గితే దగ్గు మాత్రం మూడు వారాల వరకూ కొనసాగుతుందని పేర్కొంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** చేతులను క్రమం తప్పకుండా సబ్బుతో కడగాలి. లక్షణాలు ఉన్న వారు మాస్కులు ధరించాలి. కళ్లను, ముక్కును అదే పనిగా తాకడం మానుకోవాలి. వీలైనంత ఎక్కువగా ద్రవ పదార్థాలను తాగండి, జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటే పారాసెటమాల్ తీసుకోండి. షేక్ హ్యాండ్‌లు, ఆలింగనాలు వద్దు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయవద్దు. స్వీయ వైద్యం తగదు. వైద్యుడిని సంప్రదించిన తరువాత మాత్రమే మందులు వాడాలి. ఇతరులకు దగ్గరగా కూర్చొని ఆహారం తినకండి.

## ప్రారంభమయిన నీలకంఠరావుపేట గంధం ఉరుసు

**రామాపురం.మార్చి06 ప్రభాతవార్త**



మండలంలోని నీలకంఠరావుపేట సమీపంలో ఉన్న శ్రీ దర్బారు సాయి నగరంలో వెలసిన దర్గా ఉరుసు ఉత్సవాలు సోమవారం ఉదయం గంధంలో ప్రారంభమయ్యాయి. జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన నీలకంఠరావుపేట ఉరుసుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. హిందూ ముస్లీంలు ఐక్యతగా జరుపబడే ఈ ఉరుసు మహోత్సవాలుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. గతంలో దర్గా స్వామీజి దర్గా మాతాజిలు ఈ ఉరుసు ఉత్సవాలును జరిపేవారు. వారు పరమపదంచడంతో ఆ ఉత్సవాలును సత్యమయ్య స్వామిజి శంకరయ్య స్వామీజి లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆ గ్రామ సర్పంచ్ అయూబ్ ఖాన్, ఉప సర్పంచ్ మహబూబ్‌బాష దర్గా కమిటి సభ్యులు ఈ రోజు నుంచి ప్రారంభమయ్యే ఉరుసు మహోత్సవాలును అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు మంగళారం రాత్రి బెంగళూరు ముంబై వారిచే గొప్ప ఖవాలి ఏర్పాటు చేస్తున్నారు. భక్తులందరికి గంధము తీర్థ ప్రసాదములు అందించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## పోలీసుల అదుపులో స్వాతిపై దాడి చేసిన వ్యక్తులు

**పులివెందుల, మార్చి 6, ప్రభాతవార్త :**



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడుగా ఉన్న గ్జల ఉమాశంకర్‌రెడ్డి భార్య స్వాతిపై దాడి చేసిన కసనూరుకు చెందిన కొమ్మా పరమేశ్వర్‌రెడ్డి, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌రెడ్డిలను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వివేకా హత్యకేసులో ఏ3 నిందితుడు ఉమాశంకర్‌రెడ్డి భార్య స్వాతిపై రెండు రోజుల క్రితం వీరిరువురు దాడి చేశారని ఆదివారం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

## సిటిఎం పెద్దచెరువు కబ్జాపై విచారణ జరపాలి

**సిపిఐ నాయకులు డిమాండ్**

**మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :**



రూరల్ మండలంలోని అతిపెద్ద చెరువుగా ఉంటున్న సిటిఎం పెద్దచెరువు కబ్జాపైన రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరపాలని సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, మురళీలు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ శ్రీనివాసులను కలసి చెరువు కబ్జా గురించి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిటిఎం పెద్దచెరువు ఎంత భూమి కబ్జా జరిగింది వివరాలను తెలియజేయాలన్నారు. విఆర్‌ఓ రోజుకొక్క సమాచారం ఇస్తున్నారని తెలిపారు. రియల్టర్లు చెరువును కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. సిటిఎం చెరువు కబ్జాపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు క్రిష్ణమూర్తి, రెడ్డి, మురళి పాల్గొన్నారు.

## మొల్ల సాహితీ పురస్కారానికి ఎంపిక

**బద్వేలు, మార్చి 06 ప్రభాతవార్త :**

ఈ నెల 7వ తారీఖు నుండి ప్రారంభం కానున్న మొల్ల సాహితీ జయంతి ఉత్సవాలు గోపవరం మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం చేసినట్లు మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగ ఎంట హనుమంతరావు అన్నారు. వైఎస్సార్ జిల్లా, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 7 రోజుల పాటు వైభవంగా జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ ఉత్సవాలలో మొల్ల సాహితీ పురస్కారానికి కడపకు చెందిన రచయితలు రాఘవరాజు పట్టాభిరామరాజు, స్వర్ణలత దంపతులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని ఉత్సవాలలో ప్రధానం చేయనున్నట్లు హనుమంతరావు తెలిపారు. 7వ తేది ఉదయం 9 గంటలకు ఏపి మొల్ల హరిత రెస్టారెంట్ ఆవరణంలో ఉన్న మొల్ల మందిరంలోని మొల్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, గ్రామంలోని రామాలయంలో విశేష పూజలు నిర్వహించి, కార్యక్రమాలను ప్రారంభిస్తామని హనుమంతరావు తెలిపారు.

## ఘనంగా శ్రీచౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు

**కడప కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త:**



కడప నగరంలోని విజయ దుర్గా కాలనీలో శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు 2వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప మేయర్ కె.సురేష్ బాబు, కార్పొరేటర్లు మల్లికార్జున, సుబ్బరాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు గోవిందు నాగరాజు, సీఆర్ఐ సుబ్బరాయుడు, సంగనాథం ఆంజనేయులు, పల్లా రాధాకృష్ణ, ఇట్టే వేణు, సీఆర్ఐ సునీల్ జయంత్, పాలకొండ్రాయుడు, చెంగా సంటెయ్య, కె.సుబ్బరాజు, కమిటీ సభ్యులు, భక్తులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

**కడప క్రైం, మార్చి 6, ప్రభాతవార్త:**

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. సోమవారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 292 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 253 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 39 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

# సుభిక్ష జీవనాన్ని ప్రసాదించే తల్లి మల్లూరమ్మ

## –నేడు అమ్మవారి జాతర

**చిన్నమండెం.మార్చి06 ప్రభాతవార్త**





దీర్ఘకాల రోగాల నుంచి ప్రజలను సుభీక్ష జీవనాన్ని ప్రసాదించే అమ్మవారుగా మల్లూరమ్మ అమ్మవారు వెలుగొందారు. చిన్నమండెం మండలం మల్లూరు కొత్త పల్లిలో వెలసిన ఈ అమ్మవారు ఎన్నో మహిమలు కలిగిన తల్లిగా అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. ప్రతిఏటా ఘనంగా తిరుణాల జరుపుకుంటారు. ఈ యేడు కూడా ఈనెల 7, 8 తేదీలలో తిరుణాలను నిర్వహిస్తారు.

**మల్లూరమ్మ చరిత్ర:**

విజయనగరం సామ్రాజ్యాన్ని విజయనగర చక్రవర్తులు పరిపాలిస్తున్న కాలంలో చిన్నమండెం ప్రాంతానికి జగ్గరాజు అన రాజు సామంతరాజుగా ఉండేవారు. ఒకానొక దశలో జగ్గరాజు రాజ్యంలో కలరా. ప్లేగు, మలేరియా వంటి వ్యాధులు కరువు కాటకాలు సంభవించాయి. వీటి నుంచి ప్రజలను రక్షించడమెలాగో, వారిని కరువు కాటకాల బారి నుంచి కాపాడుకోవడమెలాగో జగ్గరాజుకు పాలుపోలేదు. రాజ్యసంపద నానాటికి క్షీణించిపోవడమే తప్ప ప్రజలకు సంభవించిన వ్యాధులు కరువు కాటకాలు తగ్గుముఖం పట్టడం లేదు. ఈ కాలంలోనే జగ్గరాజు భార్యకు మల్లూరమ్మ దేవత కలలో కనిపించింది. ఈ ప్రాంతంలో తనకు ఆలయాన్ని నిర్మించి పూజలు చేయాలని ఉపదేశించింది. తనకు కలిగిన స్వప్న వృత్తాంతాన్ని ఆమె రాజుకు చెప్పగా ఆయన మల్లూరమ్మ ఆలయం నిర్మించి పూజలను ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రాణాంతక రోగాలు తగ్గుముఖం పట్టాయి. క్రమంగా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసి కరువ కాటకాలు దూరమయ్యాయి. ఈ ఆలయం 16వ శతాబ్దంలో జగ్గరాజు నిర్మించినట్లు స్థానిక చరిత్ర ద్వారా మనసు తెలుస్తోంది.

**నేటి నుంచి మల్లూరమ్మ తిరుణాల:**

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మల్లూరు కొత్తపల్లి గ్రామంలో యేటా ఆనవాయితీగా జరుగుతున్న మల్లూరమ్మ తిరుణాళ్ల ఈ యేడు మార్చి 7, 8 తేదీలలో జరుగనుంది. 7వ తేదీ మంగళవారం రాత్రి నిండు తిరుణాల, 8వ తేదీ బుదవారం రాత్రి మైలతిరుణాల వైభవోపేతంగా నిర్వహించనున్నారు. 6వ తేదీ రాత్రి మల్లూరు అమ్మ అమ్మవారిని తిమ్మారెడ్డి పల్లి నుంచి మంగళవాయిద్యాలతో ఆలయం వద్దకు పల్లకిలో తీసుకుని వచ్చి మరుసటి రోజు 7వ తేదీ ఉదయం నుంచి పూజలు ప్రారంభమవుతాయి. సంతానం లేనివారు సిద్దలపూజ, బోనాలు, అమ్మవారికి వరపడటం వంటి పూజా కార్యక్రమాలు జరుగుతాయి. మంగళవారం రాత్రి అమ్మవారి ఆలయం చుట్టు చాంధినీ బండ్లు తిప్పి మొక్కుబడులు ఉన్నవారు తీర్చుకుంటారు. బుదవారం సాయంత్రం అమ్మవారిని తిమ్మారెడ్డిపల్లి యధాస్థానానికి చేర్చడంతో తిరుణాల ముగుస్తుంది. ఈ తిరుణాలలో అమ్మవారి పట్టు వస్త్రాలు పూల అలంకరణ, ప్రసాదవితరణ ఏర్పాటు చేయడమైనది. బుదవారం ఉదయం నుంచి బోనాల కార్యక్రమం జరుగును. తదుపరి సాయంత్రం అమ్మవారి యధాస్థానం చేర్చడంతో తిరుణాల ముగియనున్నది. పూలతో అమ్మవారి గుడి అలంకరణ మరియు దీపాలతో అమ్మవారి గుడి అలంకరణ ఏర్పాటు చేయడమైనది. ఈ జాతరకు మల్లూరు కస్పా నుంచి శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారు జ్యోతులతో మల్లూరమ్మ దగ్గరకు ఊరేగింపుగా విచ్చేసెదరు.

**వీరాంజనేయ ప్రసాద్ అన్నదానం:**

రెండు రోజులు పాటు జరగనున్న మల్లూరమ్మ జాతరలో రాష్ట్ర తొగటవీర క్షత్రియ సంఘం అద్యక్షుడు మోడెం వీరాంజనేయ ప్రసాద్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే ఆయన ఆధ్వర్యంలో వండాడి, కొండమూల, మల్లూరు, చౌడేశ్వరి అమ్మవార్ల జ్యోతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆయన తిరుణాలలో వేలాదిగా ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

### – తహసీల్దార్ పీర్మున్నీ

**ఓబులవారిపల్లె, మార్చి 6, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న చిన్నఓరంపాడు, మంగంపేట బైపాస్‌లో ఉన్న పెట్రోలు బంకుల యజమానులు డీజిల్, పెట్రోలు అమ్మకాలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం స్టాక్ తదితర వాటిపై విక్రయాలు జరపాలని అలాగే ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని తహసీల్దార్ పీర్మున్నీ సూచించారు. పెట్రోలు డెలివరీ స్టాక్ ఎంత మేర ఉండాలి, ప్రభుత్వ నిబంధనల మేరకు ధరలు ఎలా ఉన్నాయి వాటి ప్రకారం వినియోగదారులకు ఎంతకు వసూలు చేస్తున్నారు, ఏవైనా పెట్రోలు పంపుల పనితీరు తదితర వాటిపై ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పెట్రోలు ధరలు, స్టాక్, ఏదైనా ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలు ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వో హరి, పెట్రోలు బంకు యజమానులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన

**రాయచోటి టౌన్. మార్చి 06 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో 36వ రోజు కొనసాగుతున్న లోకేష్‌పాదయాత్రకు రాయచోటి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబుతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. రాబోవు ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని సిఎంగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, బడగుబలహీన వర్గాలుకు న్యాయం జరగాలంటే చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మనే న్రు రామాంజులు, బడిశెట్టి రవి, మనోహర్, వాకావాసు, ముని, జనార్దన్, రామాంజులు నాయుడు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా శాసనమండలి ఎన్నికలను నిర్వహించండి

### –ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు మేరకు ఏర్పాట్లు పటిష్టం

### –జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీష పిఎస్

**రాయచోటి.మార్చి06 ప్రభాతవార్త**





శాసనమండలి ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా, ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు డా.పోలాభాస్కర్, ఎం.హరిజవహర్‌లాల్ నోడల్ అధికారులను ఆదేశించారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పై సోమవారం కడప కలెక్టరేట్ స్పందన హాల్‌లో రాష్ట్ర సాంకేతిక విద్యా కమీషనర్, సెక్రటరీ టు గవర్నమెంట్ (ఎఫ్ఏసి), జివిడి (సర్వీస్‌మరియు హెచ్ ఆర్ఎం) డా.పోలాభాస్కర్ ఐఏఎస్, దేవాదాయ శాఖ కమీషనర్ ఎం.హరిజవహర్‌లాల్ ఐఏఎస్‌లు అన్నమయ్య జిల్లా వైఎస్సార్ జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలు, జేసిలతో కలిసి సంబందిత నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి అన్నమయ్య, వైఎస్సార్ జిల్లా కలెక్టర్‌లు గిరీష పిఎస్, వి.విజయ్‌రామరాజులతో పాటు ఎస్పీలు, హర్షవర్దన్‌రాజు, అన్బురాజన్, జేసిలు సాయికాంత్‌వర్మ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్‌ఖాన్, కడప నగరం కమీషనర్ ప్రవీణ్‌చంద్, ట్రైనీ కలక్టర్ రాహుల్ మీనా, అన్నమయ్య డిఎఫ్ఓ వినోద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గిరీషా పిఎస్ పిపిటి ద్వారా వివరిస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు మేరకు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లును ప్రణాళిక ప్రకారం సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న అధికారులతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులను చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పిఓలు, ఏపిఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ మెటీరియల్ కొనుగోలు ప్రక్రియకూడా జరుతోందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్‌ను సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లును కూడా గుర్తించి అదనపు భద్రతా సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ చేయడం జరుగుతోందన్నారు. గట్టి పోలీస్ బందోబస్తును సిద్ధం చేసుకున్నామని ఎన్నికల పరిశీలకులకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో అన్నమయ్య జిల్లా, వైఎస్సార్ జిల్లా ఆర్డీవోలు, జెడ్పీసీఈవోలు, డిపిఓలు, ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరానికి బీజేపీ ఒక శనిగ్రహం

### – వైకాపా, టీడీపీలు రాహుకేతు గ్రహాలు

**వేంపల్లె, మార్చి 6, ప్రభాతవార్త :**



పోలవరం బహుళార్థక ప్రాజెక్టు. ఏపీకి ప్రకృతి ప్రసాదించిన వరమని, దీనికి బీపీపీ ఒక శనిగ్రహం, వైకాపా, టీడీపీలు రాహుకేతు గ్రహాలుగా దాపురించాయని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం రాష్ట్రానికి జీవనాడి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మానసపుత్రిక అన్నారు. 1980లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ అంయ్య శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని, కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బాధ్యతల నుండి తప్పించుకుని పారిపోయిందన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైకాపా, టీడీపీలు అధికారంలో ఉన్నంత కాలం పోలవరం ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలి

**దువ్వూరు, మార్చి 6, ప్రభాతవార్త:**



పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు అన్నారు. సోమవారం పుల్లారెడ్డిపేటలోని శ్రీకస్తూర్బా బాలికల విద్యాలయంలోని పదో తరగతి విద్యార్థినీలకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో భయపడాల్సిన పని లేదని, ఇష్ట పడి చదివి పరీక్షలు రాయాలన్నారు. పదో తరగతిలో మార్కులు విద్యార్థుల జీవితాల మలుపు తిరిగేగదని కావునా పరీక్షలు బాగా రాయాలన్నారు. ప్రభుత్వం బాలికల విద్య కోసం ఎన్నో సదుపాయాలు కల్పించిందని తద్వారా కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించడం జరుగుతోందన్నారు.ఈ సమావేశంలో బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ ఈసారి పదో తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**పులివెందుల రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :**



మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర అన్నారు. పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత ఆవశ్యకతను తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహిళా వైద్యులు శాంతిశ్రీ, లక్ష్మిప్రియలు హాజరయ్యారు. స్త్రీల ఆరోగ్యంపై వాడు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమణారెడ్డి, సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ జెప్సికా సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వీరభద్రస్వామి పల్లకి సేవ

**రాయచోటి టౌన్.మార్చి06 ప్రభాతవార్త**



శ్రీభద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు సోమవారం పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. సోమవారం అమ్మవారి పల్లకి ఉత్సవంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్యస్వామి, శంకరస్వామి, చంద్రశేఖర స్వామి, శశిధర్‌స్వామి, నాగేశ్వరయ్యస్వామి, మల్లికార్జున స్వామి, అర్చకస్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ శ్రీమతి పోలంరెడ్డి విజయమ్మ, పాలకమండలి సభ్యులు నాగభూషణం, సురేష్‌కుమార్ పాల్గొనా న్నరని ఆలయ ఈవో డి.వి.రమణారెడ్డి తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు అరటి తోట దగ్ధం

### – మంటలను అదుపు చేసిన అగ్నిమాపక అధికారులు

**ఓబులవారిపల్లె, మార్చి 6, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లె పంచాయతీలో కాల్వకాడ ఒడ్డిపల్లె ప్రాంతంలో రైతులకు చెందిన అరటి తోటకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దాదాపు రెండు గంటల పాటు అరటి చెట్లు, కంచె, పంట అగ్నికి ఆహుతైంది. విషయం తెలుసుకున్న ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో రెండు వాహనాల్లో వచ్చి కాలుతున్న అరటితోటను అగ్నిమాపక అధికారులు అదుపు చేసి కొంత మేర ఆస్తినష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ నిప్పుతో చెలగాటం ఆడడం సరైంది కాదని అది ప్రాణాలకే ప్రమాదమని ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలిసీ తెలియక బీడీ, చుట్ట, సిగరెట్లు తాగి ఆర్పకుండా వేయరాదన్నారు. ప్రజలు పునరాలోచించి రైతుల కాపర్లు తదితరులు వాటిని వాడిన తరువాత పూర్తిగా ఆర్పి వెళ్లాలన్నారు. అంతేకాకుండా విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎటువంటి గడ్డీ, చెత్త లేకుండా చూసుకొని పరిశుభ్రంగా ఉంచితే అక్కడ ఏదైనా ప్రమాదం జరిగినా అగ్నిప్రమాదాలు జరగకుండా కొంత వరకు చర్యలు తీసుకోవచ్చని అగ్నిమాపక అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పొలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోండి

**పుల్లంపేట, మార్చి 6 ప్రభాతవార్త**



ఎమ్మెల్సి ఎన్నికల్లో ఓటుహక్కును ప్రతిఒక్కరు నిర్భయంగా వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నరసింహ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా పుల్లంపేట సెంటర్‌లో 2 బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు ఓట్లు పూర్తి జాబితా తయారు కాలేదని ప్రస్తుతం 94 ఓట్లు అని, గ్రాడ్యుయేట్ ఓట్లు 937 అని ఆయన వివరించారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరికి బిఎల్‌ఒల ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.ఈనెల 13న సోమవారం ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నామని, నిర్భయంగా ఓటు వేసి ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. అనంతరం బావికాడపల్లె, అనంతసముద్రం గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించి వివాదాల పరిష్కారానికి ఆయన చొరవ చూపారు. ఇందులో తిప్పాయపల్లెకు చెందిన కృష్ణమందిరం ప్రాంతంలో ఉన్న భూమికి సంబంధించి రాజంపేట మండలం వరదయ్యగారిపల్లె గ్రామానికి చెందిన రైతుల వివాదంపై ఆయన విచారణ జరిపారు. వారిలో ఒకరికి సంబంధించిన రికార్డులను ఆఫీసు రికార్డుల్లో పరిశీలించగా అక్కడ నమోదు కాలేదనే విషయాన్ని బయటపెట్టారు. అనంతరం మరోవర్గం వారు వినతిపత్రాన్ని తహశిల్దారుకు అందజేసి ఆ రికార్డులపై పాస్‌బుక్కుపై పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. మొత్తం మీద ఆ భూమి ప్రభుత్వ భూమి అంటూ తహశిల్దారు కుమార్ ఇరువర్గాలకు తెలియజెప్పడం ఇక్కడి విశేషం. ఈ కార్యక్రమంలో సర్వేయర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దత్తత పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ

**పుల్లంపేట, మార్చి 6 ప్రభాతవార్త**



టిబి ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం దత్తత టిబి రోగికి పౌష్టికాహారాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేసినట్లు డాక్టర్ శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని టివిఎన్ ఆర్‌పురం గ్రామానికి చెందిన యశ్వంత్‌గౌడ్ దత్తత తీసుకొన్న ముగ్గురు క్షయవ్యాధి గ్రస్థులకు ఈ పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ మండలంలో దాతలు ఎవరైనా ముందుకు వచ్చి క్షయవ్యాధిగ్రస్థులను ఆదుకోవాలని, క్షయవ్యాధిరహిత సమాజాన్ని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఇదేవిధంగా యశ్వంత్‌గౌడ్ 6 నెలల పాటు ప్రతినెలా ఈ ముగ్గురు క్షయవ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం కోసం సహాయాన్ని అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## నూలివీడు పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**గాలివీడు.మార్చి06 ప్రభాతవార్త**

నూలివీడు పంచాయతీ కార్యదర్శి ఎమ్.ఎన్.రజనీస్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎంపిడివో శేఖర్‌నాయక్ తెలిపారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఓ మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో సదరు మహిళా ఉద్యోగి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిందన్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ విచారణ జరిపించి ఆరోపణలు నిజమని తేలడంతో పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## సిఎస్ఐ లోకల్ చాప్టర్ ప్రథమ వార్షికోత్సవం నిర్వహణ



**కడప, మార్చి 6 ప్రభాతవార్త :**

కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలోని కళాశాల సిఎస్సి విభాగం వారి ఆధ్వర్యంలో సిఎస్ఐ లోకల్ చాప్టర్ దినోత్సవాన్ని అనగా (మార్చి 6 న) పురస్కరించుకొని నేడు కళాశాలలో ప్రథమ వార్షికోత్సవాన్ని కళాశాల సభా సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ సిఎస్ఐ చాప్టర్ భారతదేశంలో ప్రముఖ ప్రొఫెషనల్ కంప్యూటర్స్ ఇన్ సొసైటీ విభాగ మని, గత ఏడాది ఫిబ్రవరి 25న సిఎస్‌సి, ఏఐ అండ్ ఎంఎల్ శాఖలతో 72వ శాఖను కళాశాలలో కొత్త అధ్యయనం ప్రారంభించామని తద్వారా సిఎస్సి విద్యార్థిని విద్యార్థులకు కోడింగ్ కాంటెస్టు ,హ్యాక్తాన్లు ,వర్క్ షాప్లు, గెస్ట్ ఉపన్యాసాలు, పేపర్, పోస్టల్ ప్రజెంటేషన్లు మొదలైన 18 రకాల ఈవెంట్లను ఒక ఏడాది పాటు కాలంలో నిర్వహించామని, ఇందులో ఉత్తమ ప్రదర్శన గావించబడిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశామని, భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రోత్సాహక ఈవెంట్లను నిర్వహిస్తామని విద్యార్థులకు విలువలతో కూడిన సలహాలు, సందేహాలను, మార్గదర్శకాలను నివృత్తి చేశామని మొదటి వార్షికోత్సవం సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లను అభినందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ వి లోకేశ్వర్ రెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ప్రేమ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్వేతా, రామ్ ప్రకాష్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి అసమర్థపాలనను ఇంటికి సాగనంపుదాం

### –మాజీఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి

**చిన్నమండెం. మార్చి 06 ప్రభాతవార్త**



రాష్ట్రంలో అసమర్థపాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చిన్నమండెం మండలంలోని చిన్నమండెం, దేవగుడిపల్లి పంచాయతీలలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, అరాచకాలును గురించి ప్రజలకు వివరించారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలో సామాన్య ప్రజలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. నిత్యావసర సరకులు, పెట్రోల్, డీజల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు ఇలా విపరీతంగా పెంచేసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించి వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ బాకీవుల్లాఖాన్, సిరాజ్‌అలీఖాన్, బెల్లం నరసింహారెడ్డి, అల్లగాని రెడ్డెప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా మెరుగైన వైద్య సేవలు

### – డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి.

**కాశినాయన, మార్చి 06 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని గంగనపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేలు డివిజన్ డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా॥ చంద్రహాస రెడ్డి పాల్గొని ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని సిహెచ్‌వో లక్ష్మీ ప్రసన్న, సచివాలయం ఏఎన్ఎం స్రవంతిలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలోని గంగనపల్లి, ఆకుల నారాయణపల్లి గ్రామాలకు చెందిన వ్యాధిగ్రస్తులు ఈ కాన్సెప్ట్‌లో పాల్గొనేటట్లు ప్రజలకు తెలియజేసి వారు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఆశా కార్యకర్తలు, అబ్జర్వర్, సచివాలయ ఏఎన్ఎం, సిహెచ్‌వోలు పూర్తి బాధ్యత తీసుకోవాలని వారికి డా॥ చంద్రహాస రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో బెడ్‌రిడన్ కేసులు, ఆరోగ్యశ్రీ చికిత్స పొందిన కేసులు నమోదు చేసి ఉంచాలని వారికి సూచించారు. అట్లు గుర్తించిన కేసులకు వారి ఇంటి వద్దనే చికిత్స అందించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈ దినమున 67 మందికి వైద్యం అందించి వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగిందని మరియు షుగర్, బీపి, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం ఉన్న వారికి కూడా చూడడం జరిగిందని తెలిపారు. 8 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు మరియు చిరు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 14 రకాల పరీక్షలు 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఈ వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

# 10న శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

**బద్వేలు అర్బన్, మార్చి 06 ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్‌లో ఆర్యవైశ్య శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఈ నెల 10వ తారీఖున ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో పాటు పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులతో ప్రారంభోత్సవం చేయుటకు అన్ని పనులు వేగవంతంగా చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, రాచపూడి సాయికృష్ణతో పాటు పలువురు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యులకు వారి ఉపాధి కోసం వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించుకొనుటకు పట్టణంలో ఎక్కడ చూసినా బాడుగలు అధికంగా ఉండడంతో నిరుపేద ఆర్యవైశ్యులకు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా తక్కువ బాడుగలతో వారికి ఇవ్వడానికి ఆర్యవైశ్య దాతల సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 10వ తారీఖున శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం జరుగుతుందని, కావున ఈ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి యావత్ ఆర్యవైశ్యులందరూ పాల్గొని జరగబోవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. గతంలో అమ్మవారిశాల కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన వారు చాలా మంది కూడా వాసవీ కాంప్లెక్స్ నిర్మించాలని ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ నేటికి నెరవేరడం ఎంతో సంతోషదాయకం అంటూ పలువరు ఆర్యవైశ్య వ్యాపారస్తులు, ప్రముఖులు ప్రస్తుత కమిటీ అధ్యక్షులు కె.వి.సుబ్బారావుతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్‌ను అనతి కాలంలోనే పూర్తిచేసి నిరుపేద ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకొనుటకు ఉపాధి కల్పించే విధంగా నిర్మాణం చేపట్టడం సంతోషకరం. పేద ఆర్యవైశ్యులకు వాసవీ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు కొనసాగించుకుంటూ తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఎంతగానో దోహదపడుతాయి.



**– అనుమలశెట్టి సిద్ధయ్య,**

**వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్.**

పట్టణంలోని పేద, మధ్య తరగతి ఆర్యవైశ్యులకు ఉపాధి కల్పించే విధంగా ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు దాతల సహకారంతో శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించడం సంతోషకరం. పేద, మధ్య తరగతి ఆర్యవైశ్యులు షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతన వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని దిన దిన వ్యాపార అభివృద్ధి చెందే విధంగా వాసవీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి.



**– దరిశి సుబ్రమణ్యం, శ్రీ సత్యనారాయణ ఐరన్ అండ్ హార్డ్‌వేర్స్.**